# మనం

**అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా**

గురువారం - 24 - జూలై - 2025 : పేజీలు 12


## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ**



**అనంతపురం, జూలై 23**
**మనం న్యూస్ ప్రతినిధి :**
అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి బాధిత రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మెటర్నటీ వార్డ్, సఖి వన్ స్టాప్ కేంద్రాలను

మిగతా 2లో

# పోలీసు కాంప్లెక్స్‌లో అన'కొండ'



*అనంతపురం నగర నడిబొడ్డున టవర్ క్లాక్ సమీపంలో పోలీస్ శాఖకి తల మానికంగా ఉన్న పోలీస్ కాంప్లెక్స్ ఆ శాఖ ఉద్యోగి కొండారెడ్డికి బంగారు గుడ్డు పెట్టే బాతుగా తయారయ్యిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసు శాఖలోని ఉన్నతాధికారులకు అత్యంత నమ్మకస్తుడిగా ఉంటున్న కొండారెడ్డి, దీన్ని అలుసుగా తీసుకొని కోట్ల రూపాయలను వెనకేసుకున్నట్లు తెలిసింది. ఈ శాఖలో ఉన్నత స్థాయి అధికారుల వద్ద నమ్మకస్తుడిగా నటిస్తున్న కొండారెడ్డి అధికారుల కళ్ళుగప్పి పోలీస్ శాఖకు మరియు పోలీసు వెల్ఫేర్ కు దక్కాల్సిన కోట్ల రూపాయలను దండుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పోలీసు కాంప్లెక్స్ లో ఉన్న రాఘవేంద్ర హొటల్ ఆక్రమణలు, కిచెన్, సర్వింగ్‌లో అపరిశుభ్రతపై పూర్తి వివరాలతో మరొక కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం. అదేవిధంగా కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న కొండారెడ్డి విలాసవంతమైన సొంత కాంప్లెక్స్ పై మూడో కథనంలో పాఠకులకు వివరిస్తాం.*

- ✦ దుకాణాలు, వ్యాపార సముదాయాల నిర్వహణ పేరుతో పోలీసు కాంప్లెక్స్‌లో పాగా వేసిన పోలీస్‌శాఖ ఉద్యోగి కొండారెడ్డి
- ✦ అధికారులకు నమ్మకస్తుడిగా ఉంటూ కోట్లకు పడగలు
- ✦ కాంప్లెక్స్‌లో కనీస సౌకర్యాలు కరువు
- ✦ రోడ్లన్నీ గుంతల మయం
- ✦ దుకాణాలకు వచ్చే వారికి తప్పని ఇబ్బందులు
- ✦ కళ్యాణదుర్గం రోడ్డులో కొండారెడ్డి కాంప్లెక్స్‌పై పూర్తి వివరాలతో మరొక కథనం
- ✦ పోలీస్ కాంప్లెక్స్‌లో ఉన్న రాఘవేంద్ర హొటల్ ఆక్రమణలు, అపరిశుభ్రత, కొండారెడ్డి సహకారంపై మూడో కథనం

మిగతా 2లో



**అనంతపురం జూలై 23**
**మనంన్యూస్ :**
పోలీసు శాఖకు సంబంధించిన పోలీస్ కాంప్లెక్స్ నిర్వహణ చూసు కుంటున్న కొండారెడ్డిపోలీస్ కాం ప్లెక్స్ లోని ఒక వ్యాపారికి ఇటీవల దుకాణాలన్నింటిని కట్టబెడుతున్నందుకు పెద్ద మొత్తంలో



## ప్రభుత్వ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు వేగవంతం చేయాలి

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం, కలెక్టరేట్ జులై 23 మనంన్యూస్ :**
జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వ భూముల కేటాయింపులు వేగవంతంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, సివిల్ సప్లైయిస్, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, డీఎస్ఓ, తహసిల్దార్ లు, ఆర్ఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏపీఐఐసీ, అన్న క్యాంటీన్లు, జడ్జిల కాంప్లెక్స్ లు, రైల్వే ప్రాజెక్టులు, నెడ్ క్యాప్, మైనర్ ఇరిగేషన్, ఎన్.హెచ్544డి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూములను గుర్తింపు, కేటాయింపులను వేగంగా చేపట్టాలన్నారు. ఆయా ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన అందజేయాలని, ఈ విషయమై ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. హౌస్ సైట్ దరఖాస్తులకు సంబంధించి



మిగతా 2లో

## 'భద్రత – బాధ్యత'పై ఆటో డ్రైవర్లకు అవగాహన




**పుట్టపర్తి జులై 23 మనంన్యూస్ :**
మానసిక పరివర్తనకు సదస్సు ఉపయోగపడిందన్న ఆటో డ్రైవర్లు ఆటోలు నడపడం అంటే కేవలం ప్రయాణికులను గమ్యానికి చేర్చడం మాత్రమే కాదని సమాజాన్ని మంచివైపు నడిపించేందుకు ఆటో డ్రైవర్లు విధి నిర్వహణలో భద్రంగా ఉంటూ బాధ్యతగా మెలగాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న పిలుపునిచ్చారు. బుధవారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో పుట్టపర్తి సబ్ డివిజన్ డిఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ ఆటో డ్రైవర్లకు 'భద్రత– బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ వి.రత్న జిల్లా వైద్యశాఖ అధికారి ఫైరోజ్ బేగం,హాజరై ఆటో డ్రైవర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రసంగిస్తూ విధి నిర్వహణలో భాగంగా ఆటో డ్రైవర్లు పలు ప్రాంతాలకు వెళుతుంటారని, ఆ సందర్భంలో రాత్రింబవళ్లు సమాజంలో జరిగే పలు సంఘటనలు వారి దృష్టికి వస్తాయన్నారు. అసాంఘిక శక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించడంలో ఆటో డ్రైవర్లు ఎప్పుడు ముందుండాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్ల శ్రమ వెనుక వారి కుటుంబాలతో పాటు, ప్రయాణికుల ప్రాణాలు కూడా ఉంటాయని, అందుకే తమ భద్రత ఓవైపు చూసుకుంటూ... సురక్షితంగా, నమ్మకంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. ప్రయాణికులతో ముఖ్యంగా

మిగతా 2లో

## రాయదుర్గం పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**బిహెచ్ఎల్సి నుండి తాగునీటి పంపింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం జూలై 23**
**మనంన్యూస్ :**
రాయదుర్గం పట్టణానికి రాబోయే 20 సంవత్సరాల పాటు ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారాన్ని చేపడుతున్నట్లు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. రాయదుర్గం పట్టణ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు తాగునీరు సరఫరచేసే తుంగభద్ర ఎగువ కాలువ పంపింగ్ స్టేషన్లో బటన్ నొక్కి బుధవారం పంపింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూగతసంవత్సరం వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదురు కాకుండా సమ్మర్ ట్యాంకులో సమృద్ధిగా నీటినిల్వలుఉండేలాముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నా మన్నారు. దాంతో వేసవిలో పట్టణ ప్రజలకు ఎలాంటితాగునీటి సమస్య రాకుండా చేయగలిగామన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ముందుగానే రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటినిలువచేసుకోవడంమన బాధ్యతగాభావిస్తూపంపింగ్‌చేపట్టా మన్నారు. పట్టణంలోప్రధాన తాగు నీటి పైపుల అత్యవసర మరమ్మతు పనుల కోసంరూ.40లక్షలుప్రత్యేకంగా నిధులుఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరామన్నారు. పనులు చేసుకో గలిగితే

మిగతా 2లో



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

తనిఖీ చేసి వారి పనితీరు గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణయే ధ్యేయంగా ప్రభుత్వ అస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలకు చర్యలు తీసుకుంటోందన్నారు. కనుక వైద్యులు రోగులను మంచిగా పలుకరించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో లైంగిక వేధింపుల నివారణ విషయంలో కమిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మరామ్ కు సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఏవో మల్లికార్జున రెడ్డి, పలువురు వైద్యులు, జిల్లా సి డబ్ల్యూ సి చైర్మన్ మేడా రామలక్ష్మి, డాక్టర్ శంషాద్ బేగం, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## భద్రత - బాధ్యత'పై ఆటో డ్రైవర్లకు అవగాహన

మొదటిపేజీ తరువాయి...

చిన్నారులు,మహిళలు, విద్యార్థినులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. లిక్కర్, గంజాయి మొదలైన చెడు వ్యసనాలకు ఆటోడ్రైవర్లు దూరంగా ఉండాలని హితవుపలికారు. ఆటోలకుతప్పనిసరిగావెహికల్ట్రాఫికింగ్సిస్టమ్ అమర్చుకోవాలన్నారు. ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు వాహనం ఎక్కడుందో గుర్తించడానికి ఇది చాలా ఉపయోగపడుతుందన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలకు పుట్టపర్తి కి వచ్చే ఇతర రాష్ట్రాలు, దేశాల భక్తులతో ఉత్తర ప్రత్యుత్తరాలు చెరపడానికి ఆటో డ్రైవర్లకు భాషా పరమైన సమస్య ఎదురవుతుందన్నారు. అందుకే ఆంగ్లం, హిందీ భాషల్లో పట్టు పెంచుకోవాలన్నారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేసే క్రమంలో ఆటో డ్రైవర్లు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచి నీళ్లు తరచూ తాగితే ప్రయాణంలో ఇబ్బందులు తలెత్తవన్నారు. సామాజిక బాధ్యతతో మెలగే ఆటో డ్రైవర్లకు ప్రజలు, అధికారుల వద్ద మంచి గుర్తింపు ఉంటుందని, అలాంటివారి ఆర్థిక అభివృద్ధి కోసం తమ వంతు తోడ్పాటును అందిస్తామన్నారు. ఆటో నడిపేటప్పుడు మానసిక నియంత్రణ చాలా అవసరం అన్నారు. ఆడపిల్లలు మహిళలపై జరిగే నేరాలను అడ్డుకోవడంతోపాటు, ఆ వివరాలను పోలీసులకు సకాలంలో చేరవేసేందుకు ఆటో డ్రైవర్లు ముందుండాలన్నారు. సమాచారం ఇచ్చే ఆటో డ్రైవర్ల వ్యక్తిగత వివరాలను రహస్యంగా ఉంచుతామన్నారు. కాగా ప్రయాణికుల భద్రతతో పాటు -తమ బాధ్యతలను గుర్తుచేసే విధంగా చక్కటి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం పట్ల ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమకు తెలియని ఎన్నో విషయాలను ఒక గురువు లాగా విశదీకరించి చెప్పిన జిల్లా ఎస్పీకి ఆటో డ్రైవర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు పాన్ పరాగ్, గుట్కా ఆల్కహాల్ వంటివి వాడడం వల్ల ప్రాణాంతకమైన జబ్బుల బారిన పడే అవకాశం ఉందని, ఇటువంటి వాటికి స్వస్తి పలికి ఆరోగ్యంగా ఉండే విధంగా మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా చర్చే విధంగా చూడాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాలకు గురైనప్పుడు వెంటనే అటువంటివారిని హాస్పిటలకు తరలించే విధంగా తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని ఆ సమయంలో ఆస్పత్రికి తరలించడం వల్ల వారి ప్రాణాలను రక్షించిన వారవుతారు. అలా ప్రాణాలు కాపాడిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన పారితోషకం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ డ్రైవింగ్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పుట్టపర్తి పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల అందరికీ ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో కంటి పరీక్షలు, దంత వైద్య పరీక్షలు, బీపీ షుగర్ వంటి పరీక్షలతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను అందజేయడమే కాక దంత పరీక్షలు నిర్వహించిన వారందరికీ పేస్టు, టూత్ బ్రష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఫై రోజ్ బేగం, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, పుట్టపర్తి, నల్లమాడ, పుట్టపర్తి రూరల్, సీఐలు సునీత, సురేష్, నరేందర్ రెడ్డి, మారుతి శంకర్ , ఎస్సైలు మల్లికార్జునరెడ్డి కృష్ణమూర్తి ,వైద్య సిబ్బంది , పుట్టపర్తి సబ్ డివిజన్లోని 800 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పోలీసు కాంప్లెక్స్‌లో అన'కొండ'

ముడుపులు తీసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా పోలీస్ కాంప్లెక్స్ లో కనీస సౌకర్యాలు లేకపోవడం నగర ప్రజలు ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపడం లేదు. కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న పోలీస్ కాంప్లెక్స్ లో రోడ్లన్నీ గుంతలు పడి ఉండడం పోలీస్ శాఖకు మచ్చ తెస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీస్ కాంప్లెక్స్ లో శుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడంతో ఇక్కడికి వచ్చే మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ కాంప్లెక్స్ నుంచి డీసీఎంఎస్ రోడ్డుకు వెళ్లే మార్గంలో మద్యం దుకాణం ఉండడంతో అక్కడ తాగుబోతుల వీరంగం ఎక్కువయింది. రోజురోజుకు పోలీస్ కాంప్లెక్స్ వన్నె మసకబారుతోంది. ప్రముఖులు బస చేసే గెస్ట్ హౌస్ ముందు మాత్రం పోలీస్ శాఖ మంచి రోడ్డు ఏర్పాటు చేసుకొని దుకాణాల సముదాయాల మధ్య ఉన్న రోడ్లను నిర్లక్ష్యం చేస్తుందనే విమర్శలు వస్తున్నాయి. కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చే దుకాణాలకు మరమ్మత్తులు చేయడంలో ఆ శాఖ దృష్టి పెట్టడం లేదు. పగుళ్లు ఏర్పడిన గోడలు, పెచ్చులుడుతున్న పైకప్పులతో వ్యాపారులు భయంగానే నెట్టుకొస్తున్నారు.

### ముప్పై ఆరు శాతం అద్దె పెంచుతున్న.. సౌకర్యాలు సున్నా..

పోలీస్ కాంప్లెక్స్ లో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రస్తుతం ఉన్న అద్దెలో ముప్పై ఆరు శాతం పెంచుతున్నట్లు తెలిసింది. అయితే అద్దె పెంచిన విధంగా ఇక్కడ సౌకర్యాలు మెరుగుపరచడం లేదు. శుభ్రమైన మరుగుదొడ్లు లేవు. కాంప్లెక్స్ లో కొనుగోళ్ల కోసం వచ్చేవారికి అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఇళ్లకు వెళ్లాల్సిందే అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో పురుషులు అక్కడ ఉన్న కార్ల చాటుకు వెళ్లి మూత్ర విసర్జన చేస్తున్నారు.

### వసూలు చేస్తున్నది ఎక్కువ.. వెల్ఫేర్ కు జమ చేస్తున్నది తక్కువ..?

దుకాణాల నుంచి వసూలు చేస్తున్న అద్దె పెద్ద మొత్తంలో ఉండగా కొండారెడ్డి వెల్ఫేర్ కు జమ చేస్తున్న అద్దె చాలా తక్కువ అని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విధంగా కొండారెడ్డి కోట్ల రూపాయలు వెనకేసుకుని ఆస్తులు కూడా పెట్టినట్లు సమాచారం. కొండారెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కూడ పెట్టాడని పోలీస్ కాంప్లెక్స్ లో ప్రచారం జరుగుతోంది.

## రాయదుర్గం పట్టణ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

అన్ని ప్రాంతాలకు తాగునీటిని సక్రమంగా అందించడానికి అవకాశం ఉందన్నారు. ఇదే కాకుండా దాదాపు రూ.76 కోట్లతో రాయదుర్గం పట్టణానికి రాబోయే 20 సంవత్సరాల వరకు ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్షిత నీటిని అందించడం కోసం ప్రతిపాదనలు రూపకల్పనచేసి ప్రభుత్వానికి సమర్పించామన్నారు. టెండర్లు ఆహ్వానించగా మొదట్లో ఎవరు ముందుకు రాలేదన్నారు. జిందాల్ సంస్థ అక్కడ పైపులు తయార చేస్తున్నందున వాళ్ళ యాజమాన్యాలతో కూడా చెప్పామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేశారు కాబట్టి ఇక్కడ అవసరాలు తీర్చాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశామన్నారు. అమృత్ టు కింద పనులు పూర్తి చేసి శాశ్వత పరిష్కారాన్నీ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, ప్రశాంతి, బుల్లారి జ్యోతి, టంకశాల హనుమంతు,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి,బండి చిన్న, పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.



## హరిహర వీరమల్లు చిత్రం జయప్రదం కావాలి

పాల్గొన్న మండల జనసైనికులు, అభిమానులు, కార్యకర్తలు



**తనకల్లు,జులై 23 (మనంన్యూస్):** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన సోషల్ ఫాంటసీ చిత్రం హరిహర వీరమల్లు చిత్రం అఖండ విజయం సాధించాలని కన్వీనర్ కొట్టి రమణ అధ్యక్షతన బుధవారం పాపాగ్ని నది ఒడ్డున వెలసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి పూజలు చేసుకున్న అనంతరం బైక్ ర్యాలీ ద్వారాతో కొక్కంటిక్రాస్‌లోని బస్టాండ్ కూడలి వరుకు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వైభవంగా ప్రజలకు అన్నదాన సౌకర్యం కల్పించడం జరిగింది. జనసేన మండల కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయినటువంటి కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా ఘనంగా ప్రారంభవ వేడుకలను కొక్కంటి క్రాస్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈ చిత్రం ఘన విజయం సాధించాలని మండల జనసైనికులు ఆశాభావాన్ని వ్యక్తపరిచినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన కన్వీనర్ కొట్టి రమణ, సీనియర్ నాయకులు కొట్టి అశ్వత్ కుమార్,ఎంపీటీసీ అమర్ కార్తికేయ, పులి మహేష్,బబ్లు,మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## మొబైల్ ఫోన్ సేవలకు మన మిత్రుడు



**నంబులపూలకుంట జులై 23 మనంన్యూస్ :** తెలుగుదేశం మండల యువ నాయకుడు వంకమద్ది రవీంద్ర ఒక సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఏర్పడి నుంచి ప్రతి సామాన్య పౌరుడికి ప్రభుత్వం యొక్క సేవలు సులభతరంగా అందడానికి, వారి సమస్యలు తెలియా చేయడానికి ప్రభుత్వ సేవలు సులభతరంగా ఉండే విధంగా ఇప్పుడు ఉండే ఆధునిక టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని ఒక మొబైల్ ఫోన్ సహాయముతో పౌర సహాయక సేవలు వినియోగించుకునే అవకాశాన్ని అమలు చేసింది ఇందు గాను మన మిత్రమా వాట్సాప్ ఈ గవర్నర్స్ 95552300009 నంబర్‌తో ప్రతి ఒక్కరికి అందుబాటులోనికి తెచ్చింది.

## ప్రభుత్వ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులు వేగవంతం చేయాలి

పెండింగ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సివిల్ సప్లైయిస్ పరిధిలో ఈనెల 25వ తేదీ నాటికి ఎంఎల్ఎస్ పాయింట్లకు సరకుల రవాణా పూర్తి చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో 37 శాతం స్టాక్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, మిగిలినది రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని, ఎంఎల్ఎస్ పాయింట్లను ఆర్డీఓలు తనిఖీలు చేయాలన్నారు. ఈ విషయమై నిత్యం మానిటర్ చేసి నిత్యవసరాల సరుకుల రవాణా వెంటనే పూర్తి చేయాలని, 26వతేదీ నుంచి సరుకుల పంపిణీ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో సిఎస్డిటిలు, తహసిల్దార్లు ఎఫ్.పి షాపులను తనిఖీలు చేయాలన్నారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులతో జీరోపావర్టీ పీ4పై సమీక్ష నిర్వహించారు. పీ4పై ప్రత్యేకదృష్టిసారించాలని,ఈ కార్యక్రమం కింద మార్గదర్శకులను గుర్తించడం, బంగారు కుటుంబాలనుదత్తతఇవ్వడం చేయాలని, ఇందులో కేటాయించిన లక్ష్యానికిఅను గుణంగాఎప్పటికప్పుడుపురోగతితీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి చర్యలు చేపట్టాలి

▪ అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారం అందించేందుకు ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 ▪ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి జూలై 23 మనం న్యూస్ :** మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ, అక్రమ రవాణా నిరోధంపై జిల్లా ఎస్పీ రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకొని సరఫరా జరిగే అవకాశాలుఎక్కువగా ఉంటాయని మాదకద్రవ్యాల విక్రయాలనుజరిగేచోట గట్టి నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం ఈగల్ అనే సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. గంజాయి నేరస్తులపై సైకోట్రోపిక్ పదార్థాల అక్రమ రవాణా నిరోధక చట్టం 1988 క్రింద డిటెన్షన్ చేయబడుతుందని అన్నారు. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులను ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్ చేసి జప్తు చేయాలని అన్నారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎటువంటి పొగాకు ఉత్పత్తులను అమ్మ రాదని, అలా అమ్మిన ఎడల సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం యాక్టు కింద చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి విద్యా సంస్థలలో ఈగల్ క్లబ్స్ త్వరగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, జిల్లా ఒకేషనల్ ఆఫీసర్ లను ఆదేశించారు. రైళ్లలోనూ నిరంతరం జిఆర్పి, ఆర్పిఎఫ్, లోకల్ పోలీస్, ఈగల్సెల్సభ్యులు జాయింట్ ఆపరేషన్స్ చేయడం ద్వారా ప్రజలకు భద్రతపై హామీ ఇచ్చారు. జిల్లాలో ఈగల్ సెల్ సభ్యులు చురుకుగా ఉన్నారని ప్రజలలో డ్రగ్స్ జోలికి వెళ్లకుండా చేయాలని, డ్రగ్స్ మహమ్మరి బారినపడి జీవితం నాశనం చేసుకోకూడదని అన్నారు. ప్రభుత్వం " డ్రగ్స్ వద్దు బ్రో" అని నినాదం ఇచ్చిందన్నారు. అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారం కోసం ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్: 1972 ఉందని సమాచారం తెలుపాలని, తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలగురించిపాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ ఆర్ ఎక్స్ టాబ్లెట్స్ విక్రయించరాదని అన్నారు. పట్టణానికి దూరంలో పాడుబడిన భవనాలను గుర్తించి నిఘా ఉంచాలని అన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలవినియోగం, రవాణా అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోఈగల్టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధం, వాడకంపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్ నందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్, కాలేజీ, హాస్టల్స్ దాబాలలో, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో బోర్డులు మత్తు పదార్థాల నివారించే పోస్టర్లనుఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ధర్మవరం ఆర్డిఓ మహేష్, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పోలీస్ అధికారులు, జిల్లా ఈగల్ సెల్ ఆర్ ఎస్ ఐ కె. శ్రీహరి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు క్రైస్తవులకు తెలియజేస్తాం..

▪ క్రైస్తవ అభివృద్ధి టీడీపీకే సాధ్యం ▪ టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు

**అనంతపురం, జూలై 23, మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులకు తెలియజేస్తామని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు, విదేశీ విద్య, పాస్టర్లకు గౌరవితనం విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జెరూసలేమి యాత్ర, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ మూడు సంవత్సరాల ఉన్న కాల పరిమితిని 10 ఏళ్లకు పెంచి ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకున్నందుకు అవకాశం కల్పించారని, బరియల్ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులు అంజూరు చేయడం జరిగిందన్నారు. క్రైస్తవులకు పిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవ ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈటె స్వామిదాసుతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న పాస్టర్లను, క్రైస్తవులను సంక్షేమ పథకాలు, సబ్సిడీ లోన్లు ఇచ్చి ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

▪ కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు నిర్మాణం ▪ ఎమ్మెల్యే పరిటాల సునీత

**ఆత్మకూరు జూలై 23 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పనులు సాధ్యమని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు టిడిపి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటించారు స్థానిక నాయకులు మండల నాయకులు మండల స్థాయి అధికారులు ఎమ్మెల్యేకి పూలమాలలో శాలువాళ్ళతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు స్థానిక పోతప్ప కట్ట సమీపాన 30 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు అలాగే జయరాం కాలనీలో బీసీ కాలనీలో 70 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు అనంతరం భగత్ సింగ్ కాలనీలో ఇంటింటికి వెలుతు ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు సమస్యలు ఉంటే తెలపాలని సూచించారు పోతప్ప కట్ట సమీపాన నీటి శుద్ధి జల ప్లాంట్ ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు వడ్డే రాము నాయి బ్రాహ్మణ శివ శంకర ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు సంబంధిత అధికారులకు తెలిపి నిర్మాణానికి చర్యలు చేపట్టేలా చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు బాలాజీ పియాలేరు సింగిల్ విండో చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి నాయకులు



కొండారెడ్డినరసింహారెడ్డిశ్రీరామ్రెడ్డి వెంకట్రామిరెడ్డి రవీంద్రారెడ్డి సుధాకర్ సుధాకర్ రెడ్డి ఆ దెప్ప దాసు ఆనందు వేణుగోపాల్ పరశురాం నరసింహ చౌదరి హక్కులన్నా తదితరులు పాల్గొన్నారు

# మిస్టర్ చాయ్ కేఫ్‌లోని పరిశుభ్రతను పరిశీలించిన మెడికల్ ఆఫీసర్ తరుణ్ సాయి



**కుందుర్పి, జూలై 23,మనం న్యూస్:** మండల కేంద్రం లోని మిస్టర్ చాయ్ టి కేఫ్ ను బుధవారం మెడికల్ ఆఫీసర్ తరుణ్ సాయి తమ సిబ్బందితో పర్యవేక్షణ చేసి పరిశుభ్రత ను పరిశీలించించారు. అనంతరం టి కేఫ్ వెనక భాగంలో ట్యాంక్ లో నిల్వవుండే నీటిని పరిశీలించి అందులో దోమ లార్వాను గుర్తించారు. వెంటనే టి కేఫ్ నిర్వాహుడు మణి పిలిపించి వెంటనే ట్యాంక్ శుభ్రం చేయాలనీ ఆదేశించారు. కేఫ్ చుట్టుప్రక్కల పరిసరాల్లో టీ కప్పులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకొని వీలైతే దోమలు, ఈగలు రాకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ హేమాలత, ప్రకాష్, ఏఎన్ఎం సుధ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు పీట్ల సుధాకర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**ఓడి చెరువు, జులై 23, మనం న్యూస్:** ఓడి చెరువు మండల వార్త విలేకరి కుంచెపు శ్రీనివాసులపై టిడిపి నాయకుడు పీట్ల సుధాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నీరసిస్తూ, అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీట్ల సుధాకర్ వార్తా దిన పత్రిక లో తన పేరు రాయలేదని సదురు రిపోర్టర్ పై దుర్భాషలాడినట్లు కుంచపు శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనిచిత వ్యాఖ్యలు చేసిన పీట్ల సుధాకర్ పై చర్యలు తీసుకొని పత్రిక స్వేచ్ఛను కాపాడాలని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. పీట్ల సుధాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. పీట్ల సుధాకర్ పై చర్యలు తీసుకోవాలనిపోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ఓ రమేష్ నాయక్ కు పాత్రికేయులు గుండ్లూరు బాబా ఫక్రుద్దీన్, రంగప్ప, లక్ష్మన్న, బుద్దల గోపీనాథ్ రెడ్డి, వసంతం భుజంగరావు చంద్రశేఖర్ రెడ్డి, మహబూబ్ బాషా, మహా టీవీ మౌలాలి, కత్తి ఆనంద్, మహబూబ్ బాషా తదితరులు అందచేశారు.

# మారెమ్మ ఆలయ నిర్మాణం కోసం టీటీడీ నుంచి వచ్చిన 3 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం జులై 23 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం మండలం ఎమ్ కొండాపురం గ్రామంలో శ్రీ మారెమ్మ ఆలయ నిర్మాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నుంచి 3 లక్షల రూపాయలు చెక్కు రాగా మారెమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణం కోసం స్థల దాతలు పేట నాగప్ప కుమారులు పేట వన్నూరప్ప పేట ఆంజనేయ పేట లక్ష్మీనారాయణ పేట హనుమన్నలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గ్రామ సర్పంచ్ త్రివేణి లాల్ కృష్ణ సమక్షంలో అందజేశారు.



## సారూ గ్రామ సచివాలయం ప్రారంభించండి




**రాప్తాడు, జూలై 23,మనంన్యూస్:** రాప్తాడు మండలం బొమ్మపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం అందుబాటులోకి తీసుకు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ భవనం నిర్మించి నెలలు కావస్తున్న ప్రారంభించలేదు. గ్రామంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో సచివాలయం ఏర్పాటు చేసి స్థానికులకు సేవలు అందిస్తున్నారు. ఇరుకు గదులలో ఉండడంతో సమస్యగా మారిందన్నారు. మండల అధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన



**బొమ్మనహాల్ జూలై 23 మనంన్యూస్** : మండల పరిధిలోని ఏలంజి గ్రామంలో వ్యవసాయ శాఖ తరపున సమాచార హక్కు చట్టం మీద గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం, 2005 ( ఆర్టీఐ యాక్ట్, 2005) అనేది భారతదేశ పౌరులకు ప్రభుత్వ కార్యకలాపాల గురించి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే ఒక చట్టం ఉందని వారికి వివరించారు. ఈ చట్టం ద్వారా పౌరులు, ప్రభుత్వ అధికారులు మరియు సంస్థల నుంచి సమాచారాన్ని కోరవచ్చును. ఇది ప్రభుత్వంలో పారదర్శకత మరియు జవాబు దారితనాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. సమాచారం కోరుకునే వ్యక్తి ఒక దరఖాస్తును సంబంధిత ప్రభుత్వ అధికారికి సమర్పించి దరఖాస్తులో కోరుకున్న సమాచారం మరియు దానికోసం కారణాన్ని పేర్కొనాలి అలాగే దరఖాస్తు రుసుము కూడా చెల్లించాలి. ప్రభుత్వ అధికారి 30 రోజుల్లోపు సమాచారాన్ని అందించాలి అని తెలిపాలి,ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యులని చేయడమే ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం అని వారికీ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో ఇంటింటికీ తెలుగుదేశం

**చిలమత్తూరు, జులై 23, మనంన్యూస్:** అధికారకూటమిలో ప్రధాన పార్టీ అయిన టీడీపీ నాయకులు మండలపరిధిలోని వీరాపురం పంచాయితీ లక్ష్మీపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోర్ టు డోర్ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పతకాల గురించి లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు, రఘు శేఖర్ రెడ్డి, గంగప్ప, చెన్నమ్మ , బూత్ కన్వీనర్లు రఘునాథ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, టి.ఆదినారాయణప్ప, రాజప్ప, గంగాధరప్ప, గంగులప్ప, ఆది, పెద్ద నారాయణప్ప, విశ్వనాథ్ రెడ్డి, సురేంద్ర, చంద్రమోహన్, మంజునాథ్, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ 3సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తాం

- ఇళ్ల పట్టాల పంపిణీకి, ఇళ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- హౌసింగ్, రెవెన్యూ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదన్న ఎమ్మెల్యే సునీత



**అనంతపురం జులై 23 మనంన్యూస్ప్రతినిధి :** ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల్లో గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోనితన క్యాంప్ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణ శాఖపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం నేత పరిటాల శ్రీరామ్, ఆర్డీఓ కేశవనాయుడు, హౌసింగ్ పీడీ, డీఈ, ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలఎంపీడీఓలు,తహసీల్దార్లతోఆమె సమావేశంనిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ ఎంత వరకు వచ్చింది.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బి.ఎల్.సి.హౌసింగ్ కార్యక్రమం వంటి వాటిపై ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్‌లో సర్వే గురించి కూడా ఆమె తెలుసుకున్నారు. 2021 నుంచి 2024 వరకు మంజూరైన ఇళ్లలో ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఏవైనా ఉన్నాయా, అసలు ఇళ్ల పట్టాలు తీసుకుని పొజిషన్‌లో లేని వారి వివరాలు పూర్తి స్థాయిలో ఉండాల న్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా స్వాధీనంలో లేని వాటిని తిరిగి తీసుకోవాలన్నారు. అసలు కొంత మందికి ఎక్కడ పట్టాలు ఇచ్చారో కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి వివరాలను సేకరించాలని సూచించారు. ప్రభుత్వంకొత్తగాఇచ్చిన జీఓ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి 3సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నాయి.. లేదా ప్రైవేటు స్థలాల్లో తీసుకునేందుకు ఎక్కడ వీలుందన్నది పరిశీలించాలన్నారు. ఇళ్లులేనిప్రతి ఒక్కరి వివరాలు తెలుసుకుని.. వారికి పట్టాలు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండకుండా రెవెన్యూ, హౌసింగ్అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# పోలీస్ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేయాలి

నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలి - ప్రొబేషనరీ ఎస్సైలకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం జులై 23 మనం న్యూస్ ప్రతినిధి:** పోలీస్ శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలని జిల్లా ఎస్. పి. జగదీష్ ప్రొబేషనరి సబ్ ఇన్స్పెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో బుధవారం ప్రొబేషనరి సబ్ ఇన్స్పెక్టర్లకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా విధుల్లో ఎలా మెలగాలో తెలియజేసారు. జిల్లాకు కొత్తగా 17 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్‌స్పెక్టర్లు కేటాయించబడ్డారు. వీరిలో నలుగురు మహిళలు ఉన్నారు. వీరుజిల్లాలో ఐదు నెలల పాటు విధులు నిర్వర్తించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. జగదీష్ మాట్లాడుతూప్రొబేషనరి ఎస్.ఐ.లు పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేలా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీసు విధుల్లో అత్యంత కీలకమైనది శాంతి భద్రతలను కాపాడడం, నేరాలను అరికట్టడం, నేరస్థులను పట్టుకోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, క్రైం అగనెస్ట్ ఉమెన్,సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, తదితర అంశాలపై ఎస్.పి పలు సూచనలు చేశారు. ప్రజలతో మర్యాదగా, గౌరవంగా మెలగాలన్నారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి కృషి చేయాల న్నారు. చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ఎటువంటి పక్షపాతం చూపకుండా న్యాయం జరిగేలా చూడాలన్నారు.. గ్రామాలు, పట్టణాలలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. నేరాలను అరికట్టడానికి, ప్రజలకు భద్రత కల్పించి, కాపాడడానికి ప్రయత్నించాలన్నారు. నేరస్తులు, అనుమానితులపై నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఇతర పోలీసు అధికారులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలన్నారు. వారి సహాయాన్ని తీసుకోవడం, అవసరమైన సూచనలు చేయడం వంటివి చేయాలన్నారు.. సామాజిక బాధ్యతగా సమస్యలపై అవగాహన పెంపొందించుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ సూచించారు.

# జమ్మలబండ కొంకల్లు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

- ఖరీఫ్ పంటల సాగు పట్ల రైతులకు అవగాహన
- మండల వ్యవసాయశాఖ అధికారి వీర నరేష్




**గుడిబండ,జులై 23,మనంన్యూస్:** గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ, కొంకల్లు, గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వీరనరేష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జమ్మలబండ,కొంకల్లు గ్రామ రైతు పంట పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులు సాగుచేసిన వివిధ పంటలను పరిశీలించి,రోగ నివారణకు పలు సూచనలు,సహాలు ఇవ్వడం జరిగింద న్నారు. అదే విదంగా ఆ రెండు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైరతులతో అవగాహన సమా వేశం నిర్వహించడం జరిగిందన్నారు. రాగి సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ పైన అవగాహన కల్పించారు. వే రుసెనగ,మొక్కజొన్న, రాగి సాగులలో పాటించాల్సిన మెళకువలపై రైతులకు స్పష్టంగా వివరించారు. వ్యవసాయం, అనుబంధ శాఖలో జరుగుతున్నసంక్షేమపథకాలను రైతులకు వివ రించారు. వేరుశనగ,మొక్కజొన్న పంటలను రైరులతో కలసి సందర్శించారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంట ఇన్సూరెన్స్ లో భాగంగా కంది, మొక్కజొన్న, రాగులు పంటలకు ఇన్సూరెన్స్, ప్రీ మియంను కట్టుకోవడానికి ఈ నెల జూలై 31వ తేది వరకు గడవు ఉందన్నారు. కావున అర్హులైన రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయనకోరారు. ఈకార్యక్రమంలో వ్య వసాయశాఖ ఏఈ ఓలు మంజుళ, శారద,రైతుసేవ కేంద్రం అధికారులుహిమబిందు,కవితమ్మ, ప్రకాష్ ,ప్రకృతి వ్యవసాయం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.




## పాలపాటి దీన్నే ఆలయ హుండీ లెక్కింపు

**నల్లచెరువు జులై 23 మనం న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం ఆలయ ఈవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11.03.25 - 23.07.25 వరకు ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. హుండీ నందు స్వామివారికి మొత్తం రూ. 2,85,150 రూపాయలు భక్తులు సమర్పించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగరాజు,ఆంజనేయ దాస్, సంజీవ్, రెడ్డప్ప, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గత వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిపట్ల బహిరంగ చర్చకు సిద్ధమా?



– ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు సవాల్

**మడకశిర,జులై 23,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుపట్ల త్వరలోనే శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో ఏడాది కాలంలోనే రూ 10,710 కోట్లు విలువచేసే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తాము చేసిన అభివృద్ధిలో కనీసం 2 శాతమైన అభివృద్ధి చేసారా అంటూ ప్రశ్నించారు.ప్రస్తుతం మడకశిర నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేని వైసీపీ నేతలు తమ పత్రిక ద్వారా అబద్దాల తప్పుడు ప్రాతలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు.మా శ్వేత పత్రంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిలో ఒక్కటైనా నిరూపించే దమ్ము ధైర్యం వైసీపీ నాయకు లకు ఉందానని నిలదీశారు.వైసీపీ అధికారం కోల్పోవడంతో నాయకులు పిచ్చి పట్టి కుట్ర పూరిత రాజకీయాలు చేస్తూ,అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. ప్రస్తుతం మడకశిరలో జరుగుతున్న అభివృద్ధి పట్ల వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారంపట్ల అయన తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మడకశిర మండలం,పట్టణం లో రూ 7,500 కోట్లతో సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం జిఓ విడుదల చేయడం జరిగిందన్నారు. గుడిబండ, రొళ్ల,అగళి మండలాల్లో కూడా త్వరలోనే సోలార్ ప్రాజెక్ట్ లు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం జిఓ విడుదలకు చర్యలు చేయట్టిందన్నారు.ఆర్ అనంతపురము వద్ద డిఫెన్స్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్చలు చేపట్టిందన్నారు.ఆగస్టు లేదా సెప్టెంబర్ మాసంలో సిఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు అయన వెల్లడించారు. మడకశిర నియోజకవర్గంలోని 5మండలాల్లో రూ 15కోట్లుతో సీసీ రోడ్లు నిర్మాణం పనులు చేపట్టిన విషయం తెల్సిందేనన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి నియోజకవర్గంలో కేవలం శంకుస్థాపన చేసి గాలికి వదిలేస్తే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి నిధులు మంజూరు చేసి పూర్తి చేసిన ఘనత సిఎం చంద్రబాబు కే దక్కిందన్నారు.అదేవిదంగా కొత్తగా 7 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు.ఇప్పటికే రూ 1-50 కోట్లు సిఎం సహాయనిధినుంచి బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణి చేశామన్నారు. మడకశిర పట్టణంలో కొత్తగా రోడ్డు నిర్మాణంనకు రూ 13కోట్లు, నగరపంచాయతిలో సీసీ రోడ్లు,తాగునీరు కోసం రూ 1 కోటి వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. అహుడా లే అవుట్పనులకు రూ 5కోట్లుతో పనులకు టెండర్లు ప్రక్రియ కూడా మొదలైందన్నారు.రైతులకు 600 విద్యుత్ ట్రాన్స్ పా ర్మార్లు పంపిణి చేయడం జరిగిందన్నారు.వక్క మార్కెట్ మంజూరు,నియోజక వర్గంలో రూ



10,710 కోట్లు విలువచేసే అభివృద్ధి పనుల ను కేవలం 12నెలల్లోనే చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి పట్ల వివరాలతో కూడిన శ్వేత పత్రం విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మడకశిర ప్రాంతంలో ఎక్కడైనా సరే సమస్యలు ఉంటే వాటిని సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి తీసుకుని వస్తే వాటి పరిష్కరానికి చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు.సిఎం,డెప్యూటీ సిఎం,మంత్రి లోకేష్ల పట్ల వైసీపీ నాయకులు అన వసరంగా నోరు పరిసుకుంటే చూస్తూఊరుకోమనిఅయనహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మడకశిరమాజీమండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ,కన్వీనర్ నాగ రాజు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలను పాటించండి క్షేమంగా నివాసం చేరుకోండి

– కొత్త వాహన చట్టాలు పట్ల ఆటో డ్రైవర్లకు అవగాహన – గుడిబండ ఎస్ఐ రాజ్ కుల్లాయప్ప



**గుడిబండ,జులై 23,మనంన్యూస్:** రోడ్డు నిబంధనలను తుచా తప్పకుండ పాటిస్తూ క్షేమంగా తమ నివాసలు చేరుకోవాలని గుడిబండ ఎస్ఐ ఎం.రాజ్ కుల్లాయప్ప తెలిపారు.మండల కేంద్రమైన గుడిబండలో బుధవారం స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో మండలంలోని ఆటో డ్రైవర్లతో ఎస్ఐ అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న అదేశలమేరకు,పెనుకొండ డిఎస్పీ నరసింగప్ప ఉత్తర్వులు మేరకు,మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు నిబంధనలు,కొత్తగా విడుదలైన వాహన చట్టాలు పట్ల ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ చైతన్య పర్చడం జరిగిందన్నారు.ఆటోలలో పరిమితి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదన్నారు.ఆటోలకు సంబంధించిన రికార్డులుతో పాటు,డ్రైవింగ్ లైషన్స్ కలిగిఉండాలన్నారు.మద్యం సేవించి ఆటోలను నడపరాదన్నారు. అదేవిదంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాల న్నారు.తమ వాహనాలకు సంబంధించిన రికార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు.మైనర్లకు వాహనాలు ఇచ్చిన బండి యజమా నులకు చట్టప్రకారం జరిమానా విధించడంతో పాటు శిక్షర్హులు అవుతారన్నారు.మండలంలోని గ్రామాలలో ఎక్కడైనా,ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు, పాల్పడటంకాని, ప్రోత్సాహించడం కాని చేస్తుంటే ఆటో డ్రైవర్లు వెంటనే పోలీసులకు పక్క సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్ఐ రాజ్ కుల్లాయప్ప కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ,పోలీసు కానిస్టేబుళ్ళు,హెూం గార్డులు,మండలంలోని ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆధ్వర్యంలో సహకార బ్యాంకు అధ్యక్షులకు సన్మానం



**గోరంట్ల జూలై 23 మనంన్యూస్ :** పాలసముద్రం సహకార బ్యాంకు అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్రను పాలసముద్రం సచివాలయం లో మండల ఎంపీడీవో నరేంద్ర ఆధ్వర్యంలో ఏ.పీ.ఓ.శ్రీకాంత్ పంచాయితీ కార్యదర్శి మస్తాన్ సచివాలయం సిబ్బంది హుసేన్, అశ్వర్థ నారాయణా, మేనక ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మనోహర్, కె.జయచంద్ర రెడ్డి,మూర్తి, గంగాధర్, ఇర్షద్,అంజి (ఫీల్డ్ అసిస్టెంట్),మల్లి, కాటేపల్లిఅంజి ,అక్లానాయక్ పాల్గొన్నారు

# సీకే పల్లిలో ముగిసిన పీర్ల పండుగ

**చెన్నేకొత్తపల్లి జూలై 23 మనంన్యూస్ :** మండల కేంద్రము నందు కుల మతాలకతీతంగా నిర్వహించేది పీర్ల పండుగ (మొహరం) ను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజుల నుండి పీర్ల పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తూ బుధవారం పీర్లు ఏటికి వెళ్లడంతో జలధి కార్యక్రమం ముగిసింది. యువత ఆళావు తప్పేట్లు, మేళతాళాలుతో కేకలతో పీర్లు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాకు కొత్తగా 15 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు కేటాయింపు

విధుల్లో ఎలా ఉండాలో ప్రొబేషనరీ ఎస్సైలతో జిల్లా ఎస్పీ సమావేశం – దిశానిర్ధేశం చేసిన జిల్లా ఎస్పీ. వి రత్న..



**పుట్టపర్తి జూలై 23 మనంన్యూస్ :** జిల్లాకు కొత్తగా 15 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లు కేటాయింపుజరిగింది.జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాకు కొత్తగా 15 మంది ప్రొబేషనరీ సబ్-ఇన్స్పెక్టర్లుతోఎస్పీవి.రత్నసమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎస్పీ వి. రత్న విధుల పట్ల దిశానిర్ధేశం చేశారు. పోలీసు విధుల్లో అత్యంత కీలకమైనదైన శాంతి భద్రతలను కాపాడడం, నేరాలను అరికట్టడం, నేరస్థులను పట్టుకోవడం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, తదితరఅంశాలపైపలుసూచనలు చేశారు. చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం, పారదర్శకంగా విధులు చేపట్టి ఎటువంటి పక్షపాతం లేకుండా అందరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసు కుంటూ, వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలి. నేరాలను అరికట్టడానికి, ప్రజల భద్రతను కాపాడడానికి అవసరమైన సమాచారాన్ని సేకరించడం... నేరస్తులు, అనుమానితులపై నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే విధంగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. ఐదు నెలల కాలంలో బాగా పనిచేసి జిల్లాలో పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా ప్రజలకు సేవలందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి,ఆర్ఐలు వలి మహేష్, సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్ పాల్గొన్నారు.



# సొంత నిధులతో విద్యార్థులకు" టైలు" పంపిణీ




గోరంట్ల జడ్పీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ ప్రసాద్

**గోరంట్ల జూలై 23 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను ప్రభుత్వం పంపిణీ చేసింది.విద్యార్థులు టైలు ధరిస్తే చాలా బాగుంటుందని ఆలోచనతో అందులో భాగంగా విద్యార్థుల కోసం మరో అడుగు ముందుకు వేసినగోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఈశ్వర్ ప్రసాద్ సొంత నిధులతో పాఠశాలలోని దాదాపు 450 మందివిద్యార్థులకు టైలు పంపిణీ చేశారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో కూడా పులేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆ పాఠశాల విద్యార్థులు కూడా టైలు పంపిణీ చేయడం జరిగిందని ఈ సంవత్సరం గోరంట్ల బాయ్స్ స్కూల్కి బదిలీపై రావడంతో ఇక్కడ విద్యార్థులుకు కూడా అందజేయాల సంకల్పంతో నా సొంత నిధులతో టైలు విద్యార్థులకు అందజేశారని తెలిపారు అంతేకాకుండా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి మా పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేయుటకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లకు సూచనలు సలహాలు అందచేసిన ఎస్సై గోపి



**తనకళ్ళు,జులై 23(మనంన్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ వద్ద ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాన్ని మండల ఎస్సై గోపి సమావేశాన్ని నిర్వహించబడింది. ఈ సమావేశంలో రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాద నివారణ చర్యలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా, వాహనాలను నిబంధనలకు అనుగుణంగా నడపాలని సూచనలు ఇవ్వబడినవి.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజల ప్రాణాలు రక్షించవచ్చని ఆటో డ్రైవర్లకు తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో తనకల్లు ఎస్ఐ మరియు హెడ్ కానిస్టేబుల్ నాగ సుబ్బయ్య మరియు సిబ్బంది పాల్గొని సూచనలు అందజేశారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**హిందూపురం జులై 23 మనంన్యూస్ :** ఉన్నతాధికారుల సూచనల మేరకు బుధవారం హిందూపురం నియోజక వర్గం పరిదిలో లేపాక్షి మండలంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని హిందూపురం రూరల్ సీఐ జనార్దన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలంలోని ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువ డ్రైవర్ మంజునాథ్ మృతి

– శోక సంద్రంలో కుటుంబీకులు



**అమరాపురం,జులై 23,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం గ్రామానికి చెందిన బోయ గాదిరప్పవారి సదానంద కుమారుడు మంజునాథ్ (28) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంజునాథ్ డ్రైవర్ గా వృత్తి రీత్యా కర్ణాటక రాష్ట్రం తుమకూరు నుండి తిరుపతికి బాడుగకు టెంపోలోడ్రైవింగ్ చేసుకొని వెలుతుండగా మార్గమధ్యలోటెంపోనునిలిచి నిద్రపోయాడు. అయితే దురదృష్టవశాత్తు గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.తమ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కుమారుడు దురదృష్ట వసాత్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.కుటుంబీకులు శోక సంద్రంలో పడ్డారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

**గుత్తి రూరల్ జూలై 23 (మనం న్యూస్) :** గుత్తి పట్టణం నందు మత్తు పదార్థాలపై బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్ సబ్ డివిజన్ డిఎస్పి ఏ. శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు గుత్తి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలోనీ కళాశాలలోనూ, జనాభా ఎక్కువగా గుమికూడే ప్రదేశాల్లో డ్రగ్స్ ను వాడకుండా నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి.రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి. సైబర్‌నేరాలుఏ విధంగా జరుగుతున్నాయి మనం ఎలా అప్రమత్తంగా ఉండాలోతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వీడియో రూపంలో ఎల్ఈడి స్క్రీన్ ఉపయోగించి ప్రజలకి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రాగులపాడు లిఫ్ట్‌కు చేరుకున్న కృష్ణా జలాలు : ఫలించిన మంత్రి పయ్యావుల కేశవ్ కృషి



**అనంతపురం జులై 23 మనం బ్యూరో :** కృష్ణా జలాలు బుధవారం ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని రాగులపాడు లిఫ్ట్ కు చేరుకున్నాయి.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను వంద రోజుల్లోనే పూర్తి చేసారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కాలువ వెడల్పు పనుల పూర్తితో 1,450 క్యూసెక్కుల నుంచి 3,400 క్యూసెక్కులకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ నీటి ప్రవాహ సామర్థ్యం పెరగనుంది. జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి అయ్యాయి.దీనితోఉరవకొండ నియోజక వర్గం లోని రాగులపాడు లిఫ్ట్‌కు కృష్ణా జలాలు చేరుకున్నాయి. మూడు పంపుల ద్వారా 850 క్యూసెక్కుల నీరు విడుదల కావడంతోకృష్ణా జలాలకు రైతులు, నాయకులు, అధికారులు జలహారతినిచ్చారు. తాము అధికారంలోకి వస్తే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను చేపడతామని మాట ఇచ్చి.. చెప్పినట్టుగానే అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కాలువ వెడల్పు పనులను మంత్రి మొదలు పెట్టించారు. ఆ తర్వాత పనులను ఈ సీజన్లోనే ఎన్నడూలేని విధంగా కేవలం వంద రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ పనులను సకాలంలో పూర్తి చేయించారు.ఇప్పటికే హెచ్ఎన్ ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు దాదాపుగా పూర్తి అయ్యాయి. ఈ సీజన్లో కాలువలో నీరు ప్రవహించే సమయానికల్లా మేజర్ పనులను పూర్తి చేయడంతో నీరుపారేందుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పోయింది. ఈ సీజన్లోనే కాలువలో 3,450 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించగా, అందుకు అనుగుణంగా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు కూడా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని వేగవంతంగా వెడల్పు పనులను పూర్తి చేశారు. గతంలో హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలో 1,300 నుంచి 1,400క్యూసెక్కుల వరకు నీరు ప్రవహి స్తుండగా, వెడల్పు పనులు పూర్తి కావడంతో 3,200 నుంచి 3,450 క్యూసెక్కుల నీరు కాలువలో ప్రవహించే అవకాశం ఉందని హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్ తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో హెచ్ ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను కేవలం వంద రోజుల్లోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని, జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులు పూర్తి పనులను పూర్తి చేయడం జరిగిం దని ఎస్ఈ తెలిపారు. వీటితోపాటు తూములు ద్వారా చెరువులకు నీరు ఇవ్వడానికి కూడా చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల17న నంద్యాల జిల్లా మాల్యాల పంపుహౌస్ వద్ద కృష్ణా నీటి ఎత్తిపోత లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించడం జరిగింది. హెచ్ఎన్ఎస్ ఎస్ కాలువ ద్వారా నీరు అనంతపురం జిల్లా సరిహద్దుల్లోకి మంగళవారం చేరగా, అదేరోజు సాయంత్రం ఉరవకొండ నియోజక వర్గంలోని ఛాయపురం గ్రామం వద్ద నీరు నియోజక వర్గంలోకి ప్రవేశించడం జరిగింది. వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామం వద్దనున్న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువలో వెడల్పు పనులను ఈ ఏడాది మే 9న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించి ఈ సీజన్లోనే వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.. సీఎం ఆదేశాలకు అనుగుణంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులపై సమీక్షలు నిర్వహిస్తూ నీరు వచ్చేలోపే పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. సంబంధిత కాంట్రాక్టర్లతో వేగవంతంగా పనులు చేయించారు. జూలై నెలలోనే వర్షాలు వచ్చే సమయానికల్లా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పూర్తి చేయడంపై అధికారులు కూడా దృష్టి సారించి జిల్లాలో మొదటి ఫేజ్ ప్యాకేజీ-2 పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయించారు. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పోయాయి. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పిన మాట నిలబెట్టుకున్నారని ఉరవకొండ నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తాజాగా బుధవారం వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి మూడు మోటార్ల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, నాయకులు స్విచ్ ఆన్ చేసి 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడినుంచి ఉరవకొండ నియోజకవర్గం ద్వారా జీడిపల్లి జలాశయానికి చేరుకోనున్నాయి. జీడిపల్లి జలాశయం వద్ద 216.300 కిలోమీటర్ వద్ద ఇన్ఫాల్ రెగ్యులేటర్ వద్ద గురువారం నీటికి జలహారతి నిర్వహించడం జరుగుతుందనిహెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ తెలిపారు.



# రైతు ఇంట్లో పాలేరులా పనిచేస్తా

కనేకల్లు చెరువులో జల హారతి నిర్వహించిన కాలవ



**కణేకల్ జూలై 23 మనంన్యూస్:** కనేకల్ చెరువు వద్ద బుధవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనేకల్లు మండలంలో హెచ్ఎల్ సి కింద ఎక్కువ విస్తీర్ణంలో ఆయకట్టు సాగుతోందన్నారు. ఈ ఏడాది రైతులందరూసక్రమంగాపంటలు పండించుకోవాలని, దానికి అనుగుణంగా నీటి సరఫరాకు అధికారులు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. రైతులకు దశాబ్దాల కాలంగా సేవలందిస్తున్న తుంగభద్ర ఎగువ కాలువ పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారిందని ఆందోళన వ్యక్తపరిచారు. రైతు కష్టాలు ప్రభుత్వంతో వివరించి అత్యవసర మరమ్మతు పనుల కోసం రూ.35 కోట్లతో కాలువ లైనింగ్, బ్రిడ్జిలు, యు.టి. ల నిర్మాణాలు పూర్తి చేయగలిగామన్నారు. ఈ ప్రాంతంలో నాణ్యమైన ధాన్యం పంట పండిస్తుండటంతో పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంలో కూడా ఎక్కువ ధరలకు బియ్యం అమ్ముడు పోతున్నాయన్నారు. ఒక పాలేరులాగా రైతుల ఇంట్లో వాళ్లకు అందుబాటులో ఉంటానని, వాళ్ళ కష్టాల్లో, సంతోషాల్లో తోడుగా నిలుస్తానని తెలియచేశారు. రైతుకు ఏ కష్టం రాకుండా చూసుకొనే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప, ఆనంద రాజు, ఆది, రమేష్, చాంద్, హనుమంత రెడ్డి, వన్నారెడ్డి,హనకానహాల్ మల్లి కార్జున, నాగార్జున, రామప్ప (బ్రహ్మసముద్రం)మారుతి ఉడేగోళం, ఎర్రిస్వామి( బెనికల్, మాజీ ఎంపీటీసీ ), రమేష్ (బెనికల్),తదితరులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలంటూ ధర్మవరంలో భారీ బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీలో పాల్గొన్న జనసేన నేత మధుసూదన్ రెడ్డి,పవన్ కళ్యాణ్ అభిమానులు



**ధర్మవరం జులై 23 మనం న్యూస్ :** హరిహర వీరమల్లు చిత్రం గురువారం విడుదల కానున్న శుభ సందర్భంగా చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ బుధవారం ధర్మవరం పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది.జనసేన పార్టీ కార్యాలయం వద్ద గల అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయం నుండి గాంధీ నగర్ మీదుగా కదిరి గేట్, తేరు బజార్ వరకూ తిరిగి అక్కడి నుండి రేగాటిపల్లి రోడ్‌లోని షిరిడి సాయి బాబా గుడి మీదుగా రంగా థియేటర్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని కోరుకుంటూ ధర్మ వరంలో ఒకరోజు ముందే అభిమానులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు.ఈ సినిమా ఘన విజయం సాధించటం తధ్యమన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాలలో మొట్టమొదటిసారిగా హరిహర వీరమల్లు సినిమా దేశవ్యాప్తంగా విడుదల కానున్నదన్నారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద కొత్త రికార్డులను సృష్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ బైక్ ర్యాలీలో పవన్ కళ్యాణ్ అభిమా నులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులైన పలువురు మహిళలు పాల్గొన్నారు.



# సంఘాలను బలోపేతం చేయండి

– రుణాలను సక్రమంగా చెల్లించాలి

– వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ నాగరాజు



**అమరాపురం,జులై 23,మనంన్యూస్ :** మహిళా సంఘాలు బలోపేతనికి ప్రతి ఒక్కరు పాటు పడాల్సిందిగా వెలుగు మడకశిర ఏరియా కోఆర్డీ నేటర్ ఎస్ఆర్ నాగరాజు తెలిపారు. మండలకేంద్రమైన అమరాపురం హేమా మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో బుధవారం మండలంలోని గ్రామాఖ్య సంఘాల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాలు వివోలతో సమావేశం నిర్వహించారు. మహిళా సంఘాల్లో తీసుకున్న సిఐఎఫ్, శ్రీనిధి, రుణాలు సక్రమంగా వినియోగించుకొని వాయి దాల ప్రకారం తిరిగి చెల్లించాలని అయన కోరారు. అనంతరం సంఘాల పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు అనురాధ, సరస్వతి, ఏపీఎం ముత్యాలప్ప, సీసీలు నాగరాజు, వీరేష్, భాస్కర్, గోపాలకృష్ణ, అకౌంటెంట్ వరలక్ష్మి మండలంలోని వివోలు,మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

– ఏపిడి శివానంద్ నాయక్



**అమరాపురం,జులై 23,మనంన్యూస్:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విధుల్లో నిర్లక్ష్యం చేస్తే మాత్రం అలాంటి వారిపై చర్యలు తప్పవని ఉపాధి హామీ పథకం ఏపిడి శివానంద్ నాయక్ తెలిపారు. అమరాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని ఉపాధి హామీ పథకం టిఏ,ఎఫ్ఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిడి మాట్లాడుతూ మండలంలో హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటలు పెంపకం పనులను వేగవంతం చేయాలన్నారు. అదేవిదంగా కూలీలు శాతం పెంచలన్నారు. కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లిందే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ శివన్న,ఏఇ జగదీష్,బి ఎఫ్ టి హనుమంతరాయప్ప,మండలంలోని టిఏ,ఎఫ్ఏలు,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## పీ4విధానంతో బంగారు కుటుంబాలు సంరక్షణ

**తనకళ్ళు, జులై 23 (మనంన్యూస్):** తనకల్లు మండల పరిధిలోని బాలసముద్రం గ్రామ సచివాలయం నందు జీరో పావర్టీ పీ4 విధానం నందు అర్హతగలబంగారుకుటుంబాలనుగుర్తించడం గుర్తించిన కుటుంబాలకు యొక్క అవసరాలను తెలుసుకొనుట కొరకు నీడ్ అసెస్మెంట్ సర్వే చేయుటపై గ్రామ సర్పంచ్ శ్రీమతి జయమ్మ గారి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రామా నాయక్ గ్రామ సభ నందు బుధవారం పాల్గొని తమ విలువైన సూచనలు అందించడం జరిగింది. ఈ గ్రామ సభ నందు పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.



# నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబుదే

వేదించేందుకే మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్..అనంత మేయర్ మహమ్మద్ వసీం..వైసిపి మైనార్టీ నేతల విమర్శలు



**అనంతపురం జులై 23 మనంన్యూస్ప్రతినిధి :** దేశంలో ఏ రాజకీయ నాయకుడు చెప్పని విధంగా నాణ్యమైన మద్యం ఇస్తామంటూ హామీ ఇచ్చి రూ.99కే నాసిరకం మద్యం తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం మేయర్ మహమ్మద్ వసీం మైనార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగజ్ ఘర్ రిజ్వాన్, మహిళా నాయకురాలు కమార్ తాజ్ లతో కలసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోఅంబేద్కర్రాజ్యాంగానికి తిలోదకాలుఇచ్చినకూటమినేతలు రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు. ఎన్నికలకు మునుపు రెడ్ బుక్ లో పేర్లు రాసుకుని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికి దగ్గరగా ఉన్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారన్నారు. ఎలాంటి అవినీతి మచ్చలేని, మూడు సార్లు ఎంపీగా, వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ గా కొనసాగుతున్న మిథున్ రెడ్డిపై అక్రమ కేసు పెట్టారన్నారు. లిక్కర్ స్కామ్ పేరిట అనేక మంది నాయకులపై కేసులు పెడుతున్నార న్నారు. వాస్తవానికి నాడు వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ జరిగిందా నేడు కూటమి ప్రభుత్వంలో లిక్కర్ స్కామ్ జరుగుతోందా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆధీనంలోనే మద్యం షాప్‌లు నిర్వహించారని అలాంటప్పుడు స్కామ్‌కుఆస్కారంఎక్కడ ఉందన్నారు. నేడు కూటమి నేతలే మద్యం షాప్ లు నడుపుతూ,24 గంటలు మద్యం అమ్మకాలు చేస్తూ,ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు విక్రయిస్తూ విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల పేరిటదోచుకుంటూస్కామ్ లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలనే కేసు పెట్టారన్నారు. జైలులో సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. కూటమి నేతలు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైసీపీ శ్రేణులు బయపడరని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంటే నడుస్తారని మేయర్ స్పష్టం చేశారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లాబేగ్‌మాట్లాడుతూ వైసీపీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వం ఆడుతున్న నాటకమే ఈ అక్రమ అరెస్టులన్నారు. మద్యం కుంభకోణం కట్టుకథ అల్లి అందరినీ అరెస్టులు చేసుకుంటూ పోతున్నారన్నారు. ఇవన్నీ చంద్రబాబుదర్శకత్వంలోజరుగుతున్న అరెస్టులేనని ఆయన విమర్శించారు. మైనారిటి విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శికాగజ్ ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనుఅమలుచేయలేక చేతులు ఎత్తేసే పరిస్థితి ఏర్పడటంతో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకెఎస్. ఫయాజ్, కార్పొరేటర్లురహంతుల్లా, ఇషాక్,అభూ సాలెహ,కో ఆప్షన్ సభ్యులు షంషుద్దీన్, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్రపాడు హుస్సేన్ పీరా, నాయకులు ఏ1రఫీ,దాదా ఖలీందర్, గుల్జార్ పేట దాదు,జావిద్,రియాజ్,మహబూబ్ బాషా, ఆదామ్, అబ్బాస్,నిజాం,ఆసిఫ్,హుస్సేన్ పీరా, తబ్రేజ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుకు వైకల్యం అడ్డు కాదు



**హిందూపురం జులై 23 (మనం న్యూస్):** స్థానిక మండలంలోని భవిత కేంద్రంలో ఎస్ఎస్సి 2025 లో వికాలాంగత్వమున్న ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. ఆ విధ్యార్థులను ఐటిఐ మేనేజ్మెంట్ తో మాట్లాడి జాబ్ గ్యారంటీ కూడా తీసుకొని ఐటిఐలో చేర్చడం జరిగింది. మంజుశ్రీ, దివ్యశ్రీ, సుహాన, అజాం, సాయి శ్రావణ్, గాయత్రి అనే విద్యార్థులకు భవిత కేంద్రం వద్ద బుధవారం ఎంఈఓ గంగప్ప ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేయడంజరిగినది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ రమేష్ కుమార్, ఎమ్మెల్యే పీఏ వీరయ్య,డిస్టిక్ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్,ఆల్టర్నేటివ్ స్కూల్ కోఆర్డినేటర్ ఆనందబాబు తదితరులు సన్మానం చేశారు. ఈ సంధర్భంగా వీరయ్య మాట్లాడుతూ చదువుకు వైకల్యం అడ్డు కాదని అనేక ప్రముఖులు స్టీఫెన్ హాకింగ్, జైపాల్ రెడ్డి ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలని పేర్కొన్నారు. మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్య మీకు దేవుడిచ్చిన వరంగా భావించాలని, తప్పకుండా మీ కష్టాలుతొలగిపోయి మంచి రోజులు వస్తాయని భరోసా కల్పించారు. ఎంఈఓ గంగప్ప మాట్లాడుతూ డాక్టర్ సంజీవరాయ శర్మ, ఉజిసిక్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు . ప్రాజెక్ట్ ఆఫీసర్ సమగ్ర శిక్ష దేవరాజు మాట్లాడుతూ ఇలాంటి విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు ప్రభుత్వం తీసుకువచ్చిందనిత్వరలోనే ఆటిజం సెంటర్ కూడా ఓపెన్ చేయబోతున్నామని హామీ ఇచ్చారు. కార్యక్రమం నిర్వహణకు పాంచ జన్య శ్రీనివాసులు, దీప్తి పాఠశాలలూసీ,కృష్ణప్ప సహాకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2ప్రసన్నలక్ష్మి,హెచ్.ఎం.రంగనాయకులు,సూర్యనారాయణ జిల్లా వినియోగదారుల సంఘం ప్రెసిడెంట్ కిష్టప్ప, భవిత టీచర్స్ లలిత ,నందిని, హాజరైనారు.

# నారాయణ కళాశాలలపై చర్యలకు డిమాండ్

- పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్.ఐ.ఓకి వినతి
- మొదటి సంవత్సరం ఫీజు మూరెడు, రెండో సంవత్సరం ఫీజు బారెడు
- పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్




**అనంతపురం జిల్లా 23 మనం న్యూస్ :** పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ ఆఫీస్ నందు ఆర్.ఐ.ఓ కు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడి దోపిడీకి గురి చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తా ఉన్నాయి. మొదటి సంవత్సరం అడ్మిషన్ చేసుకునేటప్పుడు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు కలిపి ఒకే రకమైన ఫీజు ఉంటుందని చెప్పి విద్యార్థిని చేర్పించుకున్న తర్వాత మొదటి సంవత్సరం అయిపోగానే రెండో సంవత్సరం చదివే విద్యార్థులతో 60 శాతం అదనంగా ఫీజును వసూలు చేస్తున్నారు ఉదాహరణకి మొ దటి సంవత్సరం 80000 ఫీజు ఉంటే రెండో సంవత్సరం వచ్చేసరికి 1,30,000 పైన ఫీజు కట్టమని ఒత్తిడి గురి చేస్తూ ఈ ఫీజు కడితేనే విద్యార్థిని మా కళాశాలలో చదివనీస్తాము లేకపోతే టిసి తీసుకొని వెళ్ళిపోండి అనే కోణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో యాజమాన్యం చెప్పడం చాలా బాధాకరం. ఫీజు మాట్లాడిన తర్వాత నే పుస్తకాలు కొనాలి ఆది కచ్చితంగా మా వద్దే కొనాలి 15000 వేల రూపాయలు పెట్టి మావద్దే కొనాలని తీవ్ర ఒత్తిడి గురి చేస్తా ఉన్నారు. ఫీజు నియంత్రణ చట్టంప్రకారం మొదటి సంవత్సరం రెండో సంవత్సరం ఫీజుల మధ్య వ్యత్యాసం కేవలం 10 శాతం మాత్రమే ఉండాలి కానీ దానికి విరుద్ధంగా నారాయణ విద్యాసంస్థలు ఇలా తల్లిదండ్రులని విద్యార్థులని ఇబ్బందులకు గురి చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని మని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్, జిల్లా నాయకులు ఉదయ్ ,ఆనంద్ రాజ్ పాల్గొనడం జరిగింది.



# మహిళల భద్రతయే ప్రధాన లక్ష్యం

## శక్తి యాప్‌ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలి - రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**అనంతపురం, జూలై 23 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలోని మహిళలు, ఆడపిల్లల భద్రతయే మహిళా కమిషన్ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.బుధవారం అనంతపురంలోని ఎస్.ఎస్.బి.ఎన్. డిగ్రీ కళాశాలలో జిల్లా మహిళా శిశు,సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం, భద్రత, సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డా. రాయపాటి శైలజ పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, సదస్సులో భాగంగా మహిళా భద్రత పై ఏర్పాటుచేసిన సంతకాల సేకరణ ఫ్లెక్సీపై ఆమె సంతకం చేశారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళల హక్కులను కాపాడడానికి, మహిళల రక్షణ, సంక్షేమానికి మహిళలపై వివిధ రకాల హింస, దారుణాలను అరికట్టడానికి ప్రభుత్వం ద్వారా మహిళా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళల చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో అవసరమన్నారు.ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థినులు కూడా ఇప్పటినుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళల రక్షణ,భద్రత, సాధికారతలపై అవగాహన పెంపొందించుకొని చైతన్యవంతులు కావాలన్నారు. కేవలం ఎక్కడైనా ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు కట్టుబడి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో బాల్య వివాహాలు, గృహహింస, మహిళ ఉద్యోగులు, మైనర్ బాలికలపై వేధింపులు తదితర ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటన్నింటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాలేజీలో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. అలాగే ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలను తెచ్చుకోవద్దని ఆమె సలహా ఇచ్చారు. తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు కృషి చేయాలని కోరారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎవరైనా వెంటబడి వేధిస్తే భయపడకుండా హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, ఫోక్స్ చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జరిగిన విషయాలను తల్లిదండ్రులకు , సదస్సుకు హాజరు కాని సహచర విద్యార్థినిలకు తెలియజేయాలని ఛైర్పర్సన్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు సంబంధించి చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మహిళలు పిల్లలు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.అంతకుమునుపు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కార్యక్రమాల స్టాల్ ను సందర్శించారు. అలాగే గృహహింస చట్టంపై రూపొందించిన గోడ పత్రికలను ఆమె ఆవిష్కరించారు. అనంతరంచైర్ పర్సన్ మీడియాతోమాట్లాడుతూమహిళలరక్షణ,భద్రత, సాధికారతపై క్షేత్రస్థాయిలో అన్ని జిల్లాల్లో మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా తాను పర్యటిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం మహిళల సంక్షేమ, అభివృద్ధి, భద్రత కొరకు అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. సినిమాల ప్రభావం కూడా నేటి యువతపై అమ్మాయిలపై పడుతోంద న్నారు.ఆ ప్రభావాన్ని దూరం చేయాలన్నసంకల్పంతోఇలాంటిఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మరి ముఖ్యంగా ఫేస్ బుక్, ట్విట్టర్ సోషల్ మీడియా వేదికగా పరిచయాల ద్వారా పలువురు మోసపో తున్నారన్నారు. అలాంటి మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారిని చైతన్య పరిచేవిధంగా మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం కోసం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.జిల్లాలోబాల్యవివాహాలు జరుగకుండా చూడడానికి పటిష్ట చర్యలు చేపట్టేలా తాము ఆదేశించినట్లు తెలిపారు. అలాగే పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శైలజ తెలిపారు.అమ్మాయిలు విద్యపై దృష్టి పెట్టాలని, పెద్దల సూచనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకొనితమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని ఆమె సూచించారు.గృహ హింస అనేది ఒక సామాజిక రుగ్మతయని అన్నారు. చదువుకున్నవారుకూడాగృహ హింసకు పాల్పడుతుండడం దురదృష్టకరమన్నారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించిచట్టప్రకారం చర్యలు చేపడతామన్నారు. మహి ళలు పని చేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ఉద్యోగప్రాంతాల్లో,పాఠశాల,కళాశాలలలో అంతర్గత సెక్సువల్ హెరాస్మెంట్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు కావాలన్నారు.ఇందుకు సంబంధించిన అం శాలపై సంబంధిత అధికారులు మహిళలకుఅవగాహనకల్పించాలనిఆమెసూచించారు.అమ్మాయిలు,మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందుగా నిరోధించేందుకు మహిళా కమిషన్ద్వారాప్రభుత్వ సహకారంతో పలు కార్యక్రమాలతో పాటుఅవసరమైన చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. శక్తియాప్‌ను విద్యార్థినులు,మహిళా ఉద్యోగులు, మహిళలు తమ మొబైల్‌లో తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ మహిళలకు గొప్ప ఆపన్న హస్తంగాసహకరిస్తుందని తెలిపారు.సమాజంలో ఆడ,మగ అనే తేడా లేకుండా పరస్పరం గౌరవించుకోవాల న్నారు. జీవించే హక్కు ఆడ మగ వారికి ఇద్దరికీ సమానంగా ఉంటుందని భావించాలన్నారు. అనంతరం పలువురు మహిళల నుండి వివిధ సమస్యలతో కూడిన అర్జీలను మహిళాకమిషన్‌చైర్ పర్సన్ స్వీకరించారు.కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు,జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నాగమణి, డి.ఎం.హెచ్.ఓ డా. ఈ.బి.దేవి,మాజీ నగర మేయర్ స్వరూప, దిశా పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారివనజాక్షి,సిడిపివోలు శ్రీదేవి అనురాధ,భారతి, డివిసి. ఉమా నర్మద,మానవ హక్కుల సంఘం ప్రతినిధి మధుసూదన్ శర్మ, తాసిల్దార్ హరిప్రసాద్, పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# దళితుల ద్రోహి ఎంఎస్ రాజు



- రిజర్వేషన్‌లో గెలిచి దళితులను పట్టించుకోని ఎమ్మెల్యే అతడు
- మూడు పార్టీలతో జతకట్టి ముక్కీమూలిగితే నీకొచ్చిన మెజార్టీ 300
- నీ గెలుపు కూడా సందేహాస్పదమే..!
- దళిత బాలికకు న్యాయాలని కోరితే మొరుగుతున్నావ్..!
- హోంమంత్రి జిల్లా దాటే వరకు మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్ట్ చేయించావ్?
- 5 బస్సులు కాదు.. 100 బస్సులు పెట్టి పోలీసులు అడ్డుకోకుండా చూడు
- అగ్రవర్ణాల మోచేతి నీళ్లు తాగుతూ దళిత, గిరిజనులకు ద్రోహం చేస్తావా?
- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుపై వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు
- ప్రభుత్వం వెంటనే దళిత బాలిక, గిరిజన విద్యార్థిని కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్
- యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి

**అనంతపురం, జూలై 23 మనం న్యూస్ :** "ఎస్సీ, ఎస్టీలు ప్రజాప్రతినిధులైతే దళితులు, గిరిజనులకు న్యాయం జరుగుతుందని రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్ వల్ల ఎంతో మంది పార్లమెంట్‌కు, అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అందులో భాగంగానే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలుగా గెలిచారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు దళితులకు అన్యాయం జరిగితే న్యాయం చేసే దిశగా ఆలోచించకుండా అదే దళిత, గిరిజన నాయకులపై సన్నాసులు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు. దళితులకు న్యాయం చేయలేని ఎంఎస్ రాజు దళిత ద్రోహి" అని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత బాలికపై సామూహిక లైంగిక దాడి చేశారు. మూడు రోజుల క్రితం ఆ బాలిక మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతపురం సర్వజనాస్పత్రిలో ఉన్న బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, యువజన విభాగం నాయకులు వెళ్తే పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. నెల రోజుల నుంచి కనీసం ఆ బాలిక హెల్త్ బులెటిన్‌ను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే హోంమంత్రి అనిత మడకశిర పర్యటనకు వస్తున్నారని తెలిసి బాలికకు న్యాయం చేయడం కోసం మంత్రి పర్యటనను అడ్డుకుంటామని పిలుపునిచ్చాం. అయితే అగ్రవర్ణాలు వేస్తున్న బిస్కెట్లకు రుచిమరిగిన ఓ కుక్క వాళ్ల మోచేతి నీళ్లు తాగుతూ మొరుగుతోంది. వైసీపీ ఎస్సీ, ఎస్టీ నాయకులు దళితులకు న్యాయం చేయాలని పిలుపునిస్తే సన్నాసులు అంటూ మాట్లాడాడు. పైగా ఈ జిల్లాలో ఎవరూ లేరా? అనంతపురం నుంచి వస్తున్నారు? అన్నాడు. బస్సులను కూడా మేం పంపుతాం రావచ్చు అని అన్నాడు. మేం ఒక్కటే అడుగుతున్నాం..! నీది అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం. అక్కడ (మడకశిరలో) టీడీపీలో నాయకులు, కార్యకర్తలు ఎవరూ లేరని నీకు టికెట్ ఇచ్చారా? అక్కడ ఓ నాయకుడు నామినేషన్ వేసిన తర్వాత లాబీయింగ్ చేసుకుని టికెట్ తెచ్చుకున్నావు. చివరకు మూడు పార్టీలతో కలిస్తే ముక్కిమూలిగి 300 ఓట్లతో గెలిచావు. ఆ గెలుపు కూడా సందేహాస్పదమే. ఫలితాలు వెల్లడించిన రోజు అక్కడ వైసీపీ అభ్యర్థి ఈరలక్కప్ప గెలిచినట్లు చెప్పి ఆ తర్వాత నిన్ను ప్రకటించారు. దళిత బాలికకు అండగా ఉంటూ హోంమంత్రి పర్యటనను అడ్డుకుంటామని మేం చెప్పగానే ఎన్నడూ లేని విధంగా మా నాయకులను అర్ధరాత్రి నుంచే ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారు? హోంమంత్రి జిల్లా దాటే వరకు రాత్రి 9 గంటల వరకు గృహ నిర్బంధంలోనే ఉంచారు. ఫ్రీగా బస్సులు పెడతానని అంటున్నావ్.. 5 బస్సులు కాదు.. 100 బస్సులు పెట్టు. దళిత బాలికకు అన్యాయం జరిగిన ఏడుగుర్రాలపల్లి పర్యటనకు మీ పోలీసులు, మీ ఎస్పీతో అనుమతి ఇప్పించు. ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులంతా వస్తాం. 100 బస్సుల్లో ఒక్క సీటు ఖాళీగా ఉన్నా ముక్కు నేలకు రాస్తా..! ఎక్కడైనా సరే మమ్మల్ని పోలీసులు అడ్డుకుంటే నీ ముక్కు నేలకు రాస్తావా? పైగా మా పార్టీ అఫిషియల్ పేజీలో మేం ధర్నా చేసిన పోస్టుపై కామెంట్ చేశానని చెబుతున్నావ్.. నీ అఫిషియల్ పేజీలో నువ్వు మాపై మాట్లాడిన వీడియోకు ఎలాంటి కామెంట్స్ వస్తున్నాయో చూసుకో..! ఈ రోజు ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతుంటే ప్రశ్నించలేని, న్యాయం చేయలేని పరిస్థితిలో నవ్వు ఉన్నావ్.. దళితుల పక్షాన నిలబడకుండా అగ్రవర్ణాల తొత్తుగా మారావు. ఎస్సీ, ఎస్టీల ఓట్లతో రిజర్వేషన్‌లో గెలిచి అదే దళిత, గిరిజనులకు ద్రోహం చేస్తున్నావు" అని సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు.

**వైసీపీ హయాంలో న్యాయం చేశాం :** వైసీపీ హయాంలో అనంతపురంలోని అశోక్‌నగర్‌కు చెందిన దళిత యువతిపై అఘాయిత్యం జరిగితే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలిచాలని సాకే చంద్రశేఖర్ గుర్తు చేశారు. అప్పట్లో మహిళా కమిషన్ ఛైర్మన్ సదరు యువతి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబంలో తల్లికి శాశ్వత ఉద్యోగం కల్పించారని తెలిపారు. ఐదెకరాల భూమిని కూడా కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో ఎక్స్‌గ్రేషియా కూడా అందజేశామన్నారు. కానీ నేడు అనంతపురంలో గిరిజన విద్యార్థిని హత్యకు గురైనా.. రామగిరి మండలంలో దళిత బాలికపై అఘాయిత్యం జరిగినా ప్రభుత్వం ఆదుకోలేదని మండిపడ్డారు. దళిత బాలిక కేసులో 14 మందిని అరెస్ట్ చేశామని చెబుతున్నారని, అరెస్టులతో బాలికకు న్యాయం చేసినట్టా? అని ప్రశ్నించారు. బాలిక తల్లికి మతిస్థిమితం లేదని, ప్రస్తుతం ఆ బాలిక, ఆమెకు పుట్టిన బిడ్డకు మంచి భవిష్యత్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

**హామీలు అమలు చేయకుంటే ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి :** ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కూటమి ఎమ్మెల్యేల ఇళ్లను యువజన విభాగం ఆధ్వర్యంలో ముట్టడిస్తామని సాకే చంద్రశేఖర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు, అరెస్టులు చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, ఎస్సీ సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షుడు అంజి, వైసీపీ నగర కార్యదర్శి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో ఉన్న ఆనందరావుపేట గ్రామం పట్టించుకోని గ్రామ సచివాలయఅధికారులు



**సింగనమల జూలై 23 మనంన్యూస్ :** సింగనమల మండల పరిధిలోని అనంధా రావుపేట గ్రామంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో అంధకారంలో ఉన్న ఆనందరావుపేట గ్రామ ప్రజలు రాత్రి వేళలో బయటికి రావాలంటే పాములు తేళ్లుకుట్టిచనిపోయేఅవకాశాలు ఉంటా యని భయంతో అరి చేతిలో ప్రాణాలు పెట్టుకుని తిరుగుతున్నారు పంచాయతీ కార్యదర్శి ఎన్నిసార్లు వినిపించుకున్నా సీమ కుట్టినట్లు కూడా నిమ్మకు నేరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేశారు ఈ సమస్య పరి ష్కరించకపోతే ఎంపీడీవో కార్యాలయం వద్ద ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజ నేయులు రాందాసు లక్ష్మీనారాయణ పెద్ద కుల్లాయప్ప నాగేంద్ర కుల్లాయి స్వామి ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు


## రోడ్డుపై వెళ్లే వాహనాలతో పోలీసులు అక్రమ వసూళ్లు



**కుందుర్పి, జూలై 23,మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ప్రధాన రహదారికి పక్కనే ఉండడం వల్ల, ఈ రహదారిలో ప్రతి రోజు పదుల సంఖ్యల లారీలు ఐచర్లు, వెళుతుంటారు. ఈ రహదారిలో వెళ్లే ప్రతి వాహనం నుండి సెంట్రీ ఉండే పోలీస్ కానిస్టేబుల్ అక్రమంగా ప్రతి డ్రైవర్ నుండి 100 రూపాయలు నుండి 200 రూపాయలు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపి స్తున్నారు. వాహనదారుల నుండి అక్రమంగా వసూలు డబ్బులు ఎవరు తీసుకుంటున్నారని, ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. వెంటనే ఉన్నత స్థాయి అధికారులు ఈ పోలీస్ స్టేషన్ను పర్యవేక్షణ చేసి స్టేషన్ ముందర సి సి కెమెరాలు ఏర్పాటు చేసి, వాహదారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు తెలియజేస్తున్నారు.

## ఆటో వాహనదారులకు అవగాహన : ఎస్ఐ కే వీరేష్

**అగళి,జులై 23 మనంన్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని బయలు ప్రదేశానికి బుధవారం ఎస్ఐ. కె వీరేష్ ఆటో వాహన దారులను పిలిపించి రోడ్డు ప్రమాద రక్షణకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్, యూనిఫామ్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను ఉంచుకోవాలని,మద్యం సేవించి వాహనాల్లో డ్రైవింగ్ చేయ కూడదన్నారు . హెల్మెట్తప్పకధరించాలన్నారు. రహదారుల నియమ నిబంధనలను పాటించి వాహనాలను నడపాలని సూచించారు. కెపాసిటీ ను మించి ఎక్కువ మందిని ఎక్కించకూడదు. అలా కాకుండా అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవన్నారు అపరాధరుసుంవేయడంతోపాటు కేసు నమోదు చేసి శిక్షలు కూడా విధిస్తారని హెచ్చరించారు. ఎస్ ఐ వీరేష్,ఏఎస్ఐ బషీర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## నేడు చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు

### చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా అన్నదాన సౌకర్యం ఏర్పాటు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి



**అమడుగురు జూలై 23 మనంన్యూస్:** మండల కేంద్రంలోని వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు జయంతి ఉత్సవాలు సంద ర్భంగా నేడు గురువారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా గత రెండు ఏళ్లుగా ఆలయ ధర్మకర్తగా పదవి బాధ్యతలు చేపట్టిన నుంచి అమ్మవారి జయంతి వేడుకలను అత్యంత వైభ వంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు తొలుత అమ్మవారికి బెంగళూరు నుంచి ప్రత్యేక వివిధ పూలను అమ్మవారికి అలంకరించి అలంకరణలో భాగంగా అమ్మవారి ఆలయం చుట్టూ అలంకరించారు అనంతరం ఏకువ జామునే అమ్మవారికి నిర్వహించిన అనంతరం జయంతి ఉత్సవాలకు విచ్చేసిన భక్తాదులకు అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న కళ్యాణ మండప సమీపంలో అన్నదాన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి తెలపారు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు భక్తులు పెద్దలసంఖ్యలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

## బీసీ వసతి గృహం తనిఖీ

**నల్లచెరువు జులై 23 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని ఎంపీడీవో రఘునాథ గుప్తా, ఏవో రామకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థుల గదులను పరిశీలిం చారు. వసతిగృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహంలోని మూత్రశా లలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వెంటనే సంబంధిత ప్రభుత్వ వైద్యశాల నందు సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రతిఒక్కరూబాగాచదివిపాఠశాలకు,వసతి గృహానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్త, రామకృష్ణ, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్యప్రకాష్ , జిల్లా ఉపాధ్యక్షుడు తరిమల గిరి

**సింగనమల జులై 23 మనంన్యూస్ :** సింగనమల నియోజకవర్గం కేంద్రం లో జిల్లా ప్లీనరీ సమావేశాలు ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాల పోస్టర్లను సింగన మల జూనియర్ కాలేజ్ లోఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలోని విద్యా రంగంలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటం నిర్వహించాలని ఈ జిల్లా ప్లీనరీ సమావేశం సింగనమల మండల కేంద్రంలో ఆగస్టు 04,05 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా విద్యను కాషాయకరణ ప్రైవేటీకరణ చేయడంలో ప్రయత్నం భాగంగా ఇప్పటికై దేశం ఉన్నవంటి అన్ని సెంట్రల్ యూనివర్సిటీ ఆర్ఎస్ఎస్ వాదనలను ప్రొఫెసర్స్ గా నియమకాలు చేస్తున్నారు. ఇది సరైన విధానం కాదు అదే విధంగా ప్రైవేటీకరణ చేయడంలో బిజెపి ముందు భాగంలో ఉంటుంది అందులో ప్రధానంగా రాష్ట్ర విద్య రంగం కు కేటాయించవలసిన బడ్జెట్ కేటాయించకపోవడం రాష్ట్ర ఉమ్మడి జాబితా ఉన్న విద్య హక్కులను కేంద్రంలో బిజెపి కలరాస్తుంది అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఉన్న విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు పెండింగ్ ఉన్నా వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తికావస్తున్న ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించకపోవడం చాలా దౌర్భాగ్యం డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించాలని ఆఫ్లైన్ విధానంలోనే కొనసాగించాలి మేజర్ మైనర్ విధానా




లను రద్దు చేయాలని ఇంటెన్షిప్ విధానాన్ని పూర్తిగా ప్రభుత్వ ఉపసంహరించు కోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పీడీ పోస్టులు భర్తీ చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయం పాత పద్ధతిలోనే కొనసాగి ంచాలి ఏయిడెడ్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారం భించాలి పాఠ్యపుస్తకాలు అందజేయాలి. అదేవిధంగా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్య అభ్యసిస్తున్న సంక్షేమ హాస్టల్లో దాదాపు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలునెలకు3000రూపాయలుపెంచాలి. అదేవిధంగా ఇప్పటి యూనివర్సిట ీలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్న వంటి గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. ఈ సమస్య లను పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక సిద్ధం చేయడానికి ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లీనరీ సమావేశాలు లో విద్యార్థులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐనాయకులుచైతన్య ప్రవీణ్, అమృత రాజ్, నందకిషోర్, చరణ్, భాస్కర్, బాబు, నవీన్, ప్రవీణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరజవాన్ మురళి నాయక్ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం

**గోరంట్ల జూలై 23 మనం న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగ ఫర్ మి – ఐ యామ్ ఫర్ ద నేషన్" అనే నినాదంతో యోగ సింధూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒపరేషన్ సింధూర్ కార్యక్రమంలో భాగంగా, దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరజవాన్ శ్రీ మురళి నాయక్ తల్లిదండ్రులకు లక్ష రూపాయలు చెక్కును చెక్కును అందజేశారు. గోరంట్ల మండలంలోని పుడగుండ్లపల్లి తండా గ్రామానికి చెందిన వీరజవాన్ మురళి నాయక్ తండ్రి శ్రీరాం నాయక్ మరియు తల్లి జ్యోతి బాయి ని యోగ సింధూర్ బృందం వారి నివాసానికి వెళ్లి కలిసి సన్మానించారు. వీరు ఒక్క కొడుకే కలిగి ఉండగా, దేశ రక్షణకై తన ప్రాణాలను త్యాగం చేసిన విషయం అందరికీ గుండెను కలిచే విషయం. వారి త్యాగం మనమందరికి ఆదర్శమైన



స్థితి. వారి ముఖాల్లో కనిపించిన బాధ, గర్వం కలగలిపిన భావనలు ప్రతి ఒక్కరినీ కదిలించాయి. ఈ సందర్భంగా యోగ సింధూర్ వ్యవస్థాప కులు డా. యోగా నారాయణ మాట్లాడుతూవీరుల త్యాగానికి సమానమైన మాటలు ఉండవు. ఈ చిన్న సహాయము వారి కుటుంబానికి మన దేశ ప్రజల తరఫున తెలియజేసే కృతజ్ఞత సంకేతం మాత్రమేననియోగ సింధూర్ నిర్వాహక కమిటీ అధ్యక్షులు కె. శివ దుర్గాప్రసాద్ అన్నారు. యోగం కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాదు, దేశ సేవకు కూడా. యోగా సింధూర్ ద్వారా మనం దేశభక్తి, ఐక్యత, సేవ భావనలతో యువతను స్ఫూర్తి పరుస్తున్నామని,ఈ నిధులు "ఒక రూపాయి – ఒక హృదయం" అనే భావనతో లక్ష మందికి పైగా యోగ డేలో సమర్పణ భావంతో అందించిన విరాళాలుఅని,యోగ సింధూర్ మరియు సక్సెస్ లైఫ్ ఫౌండేషన్ తరఫున ఇది ఒక చిన్న ప్రయత్నం దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన కుటుంబాలను గౌరవించడం,ప్రజల్లోదేశభక్తిని పెంపొందించడమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా స్టేట్ ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్, డాక్టర్ ధనుంజయ, రాధిక,మారెమ్మ టెంపుల్ ట్రస్ట్ చైర్మన్డాక్టర్ దేవరాజు స్వామి,గ్రామ వికాస్ జిల్లా సంయోజక లక్ష్మీనారాయణ మండల బిజెపి అధ్యక్షులు సీనా అసెంబ్లీ కన్వీనర్ బిజెపి శంకర సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గత పాలకులు కాలనీల్లో సమస్యలు పట్టించుకోలేదు



**కళ్యాణదుర్గం జులై 23 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాలు వార్డుల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు మున్సిపాలిటీలోని 6వ వార్డు పార్వతీనగర్ 9వ వార్డు 10వ వార్డు మారెంపల్లి 11వ వార్డుల్లో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపాలిటీ పార్టీ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలతో కలసి పాల్గొనగా మున్సిపాలిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మాజీ ఎంపీ తలారి రంగయ్యకు వాళ్ల పార్టీలో జరుగుతున్న అంతర్గత విషయాలతో మెంటల్ వచ్చిందని ఏమి మాట్లాడుతున్నారో తెలియక ఉన్నారని ఆయనకు ఎక్కిన మెంటల్ ను ప్రజలే దించుతారని అన్నారు.వైసీపీ ఇంచార్జ్ రంగయ్య ఒకప్పుడు అనంతపురం హిందూపురంలో మున్సిపాలిటీలో పనిచేశారు ఆయనకి తెలియదా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా నిధులు ఖర్చు చేయడానికి ఉండదని అలాంటి వ్యక్తి వాళ్ల పార్టీ వ్యక్తి మున్సిపల్ చైర్మన్ అయిన రాజ్ కుమార్ ను సమావేశం నిర్వహించకుండా సమావేశానికి రాకుండా అడ్డుకుంటు న్నారని స్థానిక కౌన్సిలర్ ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్ వార్డులో పర్యటిస్తుంటే స్థానిక మహిళలు వచ్చి ఆయన కనీసం ఒక్క రోడ్డు వేయాలేదు డ్రైనేజీ నిర్మించలేదని విద్యుత్ స్తంభాలు లేవని తాగునీరు అసలు లేవని మా దృష్టికి తీసుకువచ్చారు ఒకప్పుడు వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్ పరిస్థితి అందరికి తెలిసిందే అప్పటి మాజీ మంత్రి ఉషా శ్రీ ఆయనకు కుర్చీ కూడా లేకుండా చేస్తే ఎమ్మెల్యేగా ఒక బీసీ వ్యక్తి తాను కుర్చీ వేసి గౌరవం ఇచ్చారు కానీ ఆయన రంగయ్య

- కళ్యాణదుర్గంలో స్థానిక కౌన్సిలర్ ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ ఉన్న కాలనీలోనే సమస్యలు తిష్ట వేసాయని స్థానికులే చెబుతున్నారు
- లెవెన్ కేవీ విద్యుత్ తీగల కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోయారు మాజీ మంత్రి కనీసం పట్టించుకోలేదు
- రెండు నెలల్లో లైన్ మార్చి ఇబ్బంది లేకుండా చూస్తాం
- కాలనీల్లో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తాం తాగునీరు అందిస్తాం
- పీ4 ద్వారా విద్యుత్ స్తంబాలు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేస్తాం
- ప్రజల సమస్యలు సంక్షేమపథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

మాటలు విని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కాలనీల్లో ఎక్కడికక్కడ సమస్యలు వదిలేశారని మున్సిపాలిటీలో నిధులు ఉన్నప్పటికీ వాటిని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవా లంటే మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం తప్పనిసరిగా అవసర మని కానీ ఇక్కడ వైసీపీ మున్సిపల్ చైర్మన్ ఉండటం వలన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు మారెంపల్లి కాలనీలో ఇళ్ల మీద వెళుతున్న లెవెన్ కేవీ విద్యుత్ లైన్ తగిలి 6గురు మృత్యువాత చెందారని మరికొందరికి చేతులు కాళ్ళు కాలాయని గత ప్రభుత్వంలో మాజీ మంత్రి ఉషా శ్రీ చరణ్ ఏ ఒక్కరిని సమస్యలు చెప్పనీయకుండా బెదిరించడమే కాకుండా కేవలం ఆమె సంపాదనే ధ్యేయంగా పనిచేశారని విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించి అవసరమైతే సీఎమ్ డీ లెటర్ పంపి విద్యుత్ తీగలను కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా రెండు నెలల్లో మారుస్తామని హామీ ఇచ్చారు కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న చిట్టెమ్మ డయాలసిస్ పేసెంట్ రోషన్ లకు ఆర్థిక సాయం అందజేశారు అదే కాలనీలో చిన్నారులు లాస్య యశ్వంత్ లకు స్కూల్ ఫీజు కట్టేందుకు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు త్వరలోనే కాలనీల్లో నెలకొన్న సీసీ రోడ్లు డ్రైనేజీలు తాగునీటి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు పీ4 ద్వారా స్థానిక ఉపాధ్యాయుడు సంగప్ప కాలనీలో విద్యుత్ స్తంబాలు విద్యుత్ తీగలు ఏర్పాటు చేస్తారని విద్యుత్ బల్బులు సీసీ రోడ్లు వేస్తామని తెలిపారు.సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకు నేందుకుఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడంచూసిసంతోషం వ్యక్తం చేస్తున్నా న్నారు ప్రతి వార్డులోనూ పర్యటిస్తామని తెలిపారు

# సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా చంద్రబాబు అమలు



- పిల్లల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం
- టిడిపికి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు
- పుట్టపర్తి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ముమ్మినేని వెంకట్రాముడు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి జులై 23 మనంన్యూస్ :** గత ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన ముమ్మినేని వెంకటరాముడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు పుట్టపర్తి గణేష్ సర్కిల్ నుంచి సహకార సొసైటీ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు డబ్బు వాయిద్యాల మధ్య టపాసులు కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకే తగిన గుర్తింపు ఉంటుం దని చెప్పడానికి ముమ్మినేని వెంకటరాముడే నిదర్శనం అన్నారు. ప్రశాంతతకు మారుపేరైన పుట్టపర్తి ప్రాంతాన్ని ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో 90% నెరవేర్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంత్ ఉత్సవాలను రాష్ట్ర పండుగ గుర్తించాలని ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లిన మరుక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించే విధంగా ప్రత్యేక జీవో ఇచ్చిన ముఖ్యమంత్రికి , కూటమి ప్రభుత్వానికీ పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ప్రజల సమస్యలపై ఈ ప్రాంత ఎమ్మెల్యేగా కొన్ని విషయా లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి వద్దెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ గుర్తించారని సీఎంకు ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఇస్తున్న 3000 పెన్షన్ ను 4000 లకు పెంపు , పిల్లల భవిష్యత్ కోసం ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా ఆర్థిక సహాయం, ప్రతి మహిళకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, త్వరలో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడతగా రూ. 7000 పెట్టుబడి సాయం అందించనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో సుమారు 24 కోట్లతో రహదారుల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని సూచించారు. పుట్టపర్తి సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన వెంకట రాముడు రైతుల సంక్షేమం కోసం చేయాలని వారికి ప్రభుత్వం తరపున మా తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని నాయకుడు చంద్రబాబును చిర కాలం గుర్తుపెట్టుకోవాలని ప్రజలను కోరారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100 వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించే విధంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి ,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు మూడు పూటలా కడుపు నింపే అన్న క్యాంటీన్లను వైసిపి ప్రభుత్వంలో కడుపు మంట చర్యలతో వాటిని రద్దు చేసిందని గుర్తు చేశారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి రాగానే తిరిగి అన్నా క్యాంటీన్లను పునర్దరించి పేదల ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని ,ప్రజలే దేవుళ్ళు గా భావిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న తనను ఎల్లకాలం గుర్తుపెట్టుకోవాలని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. అనంతరం అమావాస్యకారం చేసిన సహకార సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన ముమ్మినేని వెంకట రాముడు , డైరెక్టర్లుగా ఎన్నికైన రామచంద్ర ఆంజనేయులును ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెదపల్లి సింగల్ విండో అధ్యక్షులు విజయకుమార్ పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయే రామాంజనేయులు



వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి , గూనిపల్లి సింగల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి చెన్నకేశవులు హిందూపురం పార్లమెంటు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , మున్సిపల్ మాజీ చైర్మన్లు పిసీ గంగన్న ,బెస్త చలపతి, సహకార సొసైటీ మాజీ ప్రెసిడెం ట్లు లింగప్ప ,వెంకటేష్ ,పుల్లప్ప ,శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, టి.శ్రీనివాసులు , సీఈఓ రవి ,రమణారెడ్డి ,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మృతిచెందిన పాత్రికేయుడు ముమ్మినేని క్రిష్టప్ప కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లిలో మృతి చెందిన పాత్రికేయుడు ముమ్మినేని కిష్టప్ప కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరా మర్శించారు. కిష్టప్ప మృతి అత్యంత బాధాకరమని ఆయన లేని లోటు ఆ కుటుంబానికి ,టిడిపి పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతిపై ఆ కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు..అదే గ్రామంలో మాదినేని వెంకటరాముడు ,సరస్వతమ్మ కుటుంబాన్నిపరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. పెద్ద కమ్మవారిపల్లిలో పలు టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వపు పాఠశాల వద్ద బోర్డు లేదు



**నంబులపూలకుంట జులై 23 మనంన్యూస్** : ప్రతి ప్రభుత్వ పాఠశాలలు గాని, కార్యాలయముగాని తప్పనిసరిగా ప్రజలందరికీ కనపడి విధంగా బోర్డుని ఏర్పాటు చేయాలి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కానీ మండల పరిధి మరికొమ్మదిన్నెపంచాయతీఉండేప్రాథమికఉన్నతపాఠశాల కొన్ని సంవత్స రాలైనాబోర్డునుఏర్పాటుచేసేవిషయంలోప్రధానోపాధ్యాయులు మర్చిపోయారు. కానీసంబంధితఅధికారి పాఠశాల తనిఖీకి వచ్చేటప్పుడు ఈ దృశ్యము కనపడ లేనట్టుగా ఉన్నది కానీ ఇంకనైనా సంబంధిత అధికారి స్పందించి ప్రభుత్వం పాఠశాల వద్ద బోర్డును ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు

## ధర్మవరం యువకవి రామకృష్ణారెడ్డికి 'మల్లెతీగ' ఆత్మీయ పురస్కారం



**ధర్మవరం జులై 23 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన యువకవి పి. రామకృష్ణారెడ్డికి మల్లెతీగ ఆత్మీయ పురస్కారం లభించింది. విజయవాడలో బుధవారం నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో ఈ పురస్కారాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ప్రదానం చేసారు.ఈ సందర్భంగా యువకవిరామకృష్ణారెడ్డిమాట్లాడుతూతానురచించిన"నీపేరేరాస్తాను స్వాతంత్ర్యమా!"అనేకవితాగానానికితనకుఈపురస్కారం లభించినట్లు తెలిపారు.కాగా పురస్కారాన్నిప్రకటించినమల్లెతీగఫౌండేషన్,మల్లెతీగమాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీకి యువకవి రామకృష్ణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చీకిరేవులపల్లిలో బంగారు కుటుంబాలపై గ్రామసభ

**ఆమడగూరు , జూలై 23 మనంన్యూస్** : మండల పరిధిలోని చీకరేవుల పల్లి గ్రామంలో బుధవారం బంగారు కుటుంబాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామనాథరెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి బంగారు కుటుంబాలను గుర్తించిందన్నారు. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు గ్రామ సభ ద్వారా ఆ కుటుంబాలను గ్రామంలో చదివి వినిపించి వారికి దిశ దశ మార్గదర్శకలను అధికారులు ఆ కుటుంబాలకు అవగాహన కల్పించారు. అనంతరం గుర్తించిన బంగారు కుటుంబాలను గ్రామాలకు మార్గదర్శకులుగా మెలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి చంద్ర, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు



## కప్పలబండలో ఎమ్మెల్యే పల్లె సింధూరమ్మకు నీరాజనాలు పలికిన ప్రజలు



**పుట్టపర్తి జులై 23 మనం న్యూస్ :** పుట్టపర్తినియోజవర్గంకప్పల బండలో నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. పుట్టపర్తి మండలం కప్పలబండలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బుధవారం నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికిప్రజలు నీరాజనాలు పలికి అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా ఎమ్మెల్యే పల్లె సింధూర కు హారతులు పట్టి తిలకం దిద్ది ఇంటింటికి ఆహ్వానించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా ప్రజలకు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పుట్టపర్తి నియోజక వర్గంలోని 193 చెరువులు , 2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలతో నింపడమే ప్రధాన ధ్యేయం అన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపడమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో రత్నమ్మ కు ఇద్దరు కుమారులైతే ఒక కుమారునికి అసలు తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు పడలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి అక్కడే ఉన్న పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి కి ఈ విషయాన్ని వెల్లడించి వారికి న్యాయం చేయాలని సూచించారు. అంతేకాకుండా తన భర్త ఈశ్వరప్పకు గుండె సమస్య ఉందని ఆర్థిక ఇబ్బందుల వల్ల చికిత్స పొందలేకపోతున్నామని ప్రభుత్వం ద్వారా ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా న్యాయం చేసే విధంగా చూస్తానని అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంకా తల్లికి వందనం పథకం ద్వారా అర్హులై ఉండి డబ్బులు అందని వారినీ గుర్తించి తక్షణమే ఆ నిధులు మంజూరు అయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ కన్వీనర్ పెదబల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ , సర్పంచ్ పెద్దన్న ,ఎంపీటీసీ మధురిమ, మారుతి

- అడుగడుగునా అపూర్వ స్వాగతం
- ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర కు హారతులు పట్టి తిలకం దిద్దిన మహిళలు
- ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వెల్లడించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

నాయుడు, మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, బొమ్మయ్య, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, గుర్రం బాబు ,గద్దె మహేష్ ,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,విశ్వనాథ్ ,శివ శంకర, శ్రీనివాసులు, సుబ్బిరెడ్డి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక అత్యాచారానికి గురైన దళిత విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం సమర్పించిన వైసీపీ నాయకురాళ్లు



**అనంతపురం, జూలై 23 మనంన్యూస్ ప్రతినిధి:** సామూహిక అత్యాచారానికి గురైన దళిత విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ వైసిపి నాయకురాళ్లు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్‌కు వినతి పత్రం సమర్పించారు.బుధవారంఅనంతపురం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజను నగరంలోని సాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల సామూహిక అత్యాచారానికి గురైన దళిత బాలిక, హత్యకు గురైన గిరిజన విద్యార్థిని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దళితులు, గిరిజన మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయన్నారు. దళిత, గిరిజన మహిళలపై దాడులు అధికమయ్యాయన్నారు. నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన గిరిజన విద్యార్థిని తన్మయిని అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. అదేవిదంగా శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో 9వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థినిపై అదే గ్రామానికి చెందిన వారు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఇటీవల ఈ బాలిక మగబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. ఈ ఘటనలను గతంలోనే జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా మీ దృష్టికి తెచ్చినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తరఫున న్యాయం చేయాలని కోరారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపించి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని కోరారు. అదేవిధంగా బాధిత కుటుంబాలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల మేరకు అందాల్సిన ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందించాలని కోరారు.. హత్యకు గురైన తన్మయి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి మంజూరు చేసి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన రాయపాటి శైలజ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, మహిళా విభాగం అనంతపురం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖ, ఎస్టీ సెల్ నగర కార్య దర్శి మణికంఠ, ఎస్సీ సెల్ నేత సంఘమేష్, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజలి, పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి హాజర, మహిళానాయకురాలు తలారి ఉష, రాధా యాదవ్, భారతి, లీలాపాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకులకు మంత్రులకు ఆహ్వానం : సోమందేపల్లి యాదవ సంఘం నాయకులు



**సోమందేపల్లి టౌన్ జూలై 23 మనం న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమందేపల్లి శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం మంత్రులు బీసీ సంక్షేమ ,చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ విద్య ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ,భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకుడు బోడే రామచంద్ర యాదవ్‌లు మంత్రుల కార్యాలయంలో ఆహ్వానించారు. ఆగస్టు నెల 22న జరుగు శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకల ఆహ్వాన పత్రికలను విజయవాడలో వారికి దుశ్యాలవాలతో బొకే అందించి సత్కరించారు. అనంతరం ఆహ్వాన పత్రికను అందజేసి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలలో పార్టీలకు కులాలకు అతీతంగా ఐకమత్యంతో హిందుత్వంతో జరుపుకుంటున్నామనివేడుకలకుతప్పకుండా హాజరుకా






వాలని మంత్రులను కోరినట్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రులు కృష్ణాష్టమి వేడుకలలో తప్పక పాల్గొంటామన్నారు. మంత్రు లను కలిసిన వారిలో సోమందేపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షులు జి మహేష్, ప్రధాన కార్యదర్శి గోపాల్ ,కోశాధికారి నరసింహమూర్తి, ప్రచార కార్యదర్శి రమేష్,మాజీఅధ్యక్షులుశివశంకర్,మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ కోశాధికారి ధనంజయ, ఓబులేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకి బాసటగా నిలుస్తున్న బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి

### - రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న చిరంజీవికి రూ. 50వేల ఆర్థిక సాయం అందజేత



**కంబదూర్, జూలై 23,మనంన్యూస్ :** మండలం పరిధిలో ని రాంపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్రీవెన్స్ విభాగ మండల అధ్యక్షుడు చింతకాయల చిరంజీవి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం విధితమే. కంబదూరు మండలం వైసీపీ సీనియర్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి బుధవారం పార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ జయం పణింద్ర,వైసీపీ సీనియర్ నాయకులు అండేపల్లిబాబు రెడ్డి, కుందుర్పి సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లతో కలసి చిరంజీవిని పరామర్శించి ఆరోగ్యం పరిస్థితుల పై వైద్యులను అడిగితెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఇంకా ఏమైనా అవసరమైతే మరింత సాయం అందిస్తానని తెలియజేశారు. అనంతరంకుటుంబసభ్యులకి తన వంతుగా రూ. 50,000వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీనాయకులు రాంపురం సర్పంచ్ చెన్నప్ప, రాంపురం ఎంపిటిసి మరెన్న, ఎస్సిసెల్నాయకులుముత్యాలప్ప,నాయకులుమల్లన్నలు పాల్గొన్నారు.

# జనసేన శ్రేణుల హర్షధ్వానాలతో హరిహర వీరమల్లు సంబరాలు

**గుత్తి రూరల్ జూలై 23 (మనం న్యూస్)** : గుత్తిలో జనసేన అభిమానులు సినీ ఉత్సవాన్ని వేడుకలకే పరిమితం చేయకుండా ఘనంగా జరిపారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, సినీ హీరో కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఇవాళ రాత్రి విడుదల కావడంతో అభిమానులలో విపరీతమైన ఉత్సాహం నెలకొంది.గుత్తి పట్టణంలోని అమృత థియేటర్ వద్ద నుండి జనసేన నాయకులు, కార్యకర్తలు, మెగా ఫ్యామిలీ అభిమానులు కలిసి భారీర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఉంచి, బాణాసంచాలు పేల్చుతూ,మేళతాళాల మధ్య, డ్రమ్స్ శబ్దాలతో పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు.ఫ్యాన్సనినాదాలతోగుత్తివీధులుహర్షధ్వానాలతో మార్మోగిపోయాయి.ఈ ఉత్సవాల్లో పాటిల్ సురేష్, బోయగడ్డ బ్రహ్మయ్య, మిద్దె ఓబులేష్, అశ్వనాగప్ప, హరి, షేక్షా, వంశీ, మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్

### - అక్కడికక్కడే అఖిల్ (17) మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

### - చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**పెనుకొండ/పరిగి జులై 23 (మనం న్యూస్)** : శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం శాసన కోట గ్రామ సమీపంలో శాసనకోట వైపు వస్తున్న ట్రాక్టర్లు ఇద్దరు విద్యార్థులు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఊటుకూరు గ్రామానికి చెందిన బుతుపర్మ చక్రవర్తి కుమారుడు అఖిల్(17) అక్కడికక్కడే మృతి చెందాడు మరొక విద్యార్థి తీవ్ర గాయాలతో హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఇద్దరు విద్యార్థులు హిందూపురం పట్టణంలోని శ్రీనివాస ఐటిఐలో విద్యను అభ్యసిస్తున్నారు.ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్ అంతే వేగంతో వెళ్లిపోయింది పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకొనిట్రాక్టర్కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై రంగడు తెలిపారు.



# తెల్లారేసరికి కంకరతో నిండిపోతున్న ప్రధాన రహదారులు

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు. పాదాచారులు - ప్రతినిత్యము...పంచాయతీ సిబ్బందికి తప్పని తిప్పలు



**గోరంట్ల జూలై 23 మనం న్యూస్ :** గోరంట్ల మండల వ్యాప్తంగా కొత్తగా రోడ్లు వేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ నిర్మాణంలో ఉన్న రోడ్లకు నిర్మాణానికి ఉపయోగించే కంకరను గుత్తేదారులు గోరంట్ల పట్టణం మీదుగా రాత్రి వేళల్లో అనునిత్యము సిమెంట్ కాంక్రీట్ తో వెళ్తున్న వాహనాలు, కంకర ఓవర్ లోడుతో ఉన్న పెద్ద పెద్ద వాహనాలు పట్టణంలో స్పీడ్ బ్రేకర్ల వద్ద వేగంగా వెళ్లడం వల్ల కంకర అంతా క్రింద పడిపోతూ తెల్లవారు సరికి రోడ్లపై కంకర ప్రత్యక్షమవుతూ ఉంది. ప్రతిరోజు పంచాయతీ సిబ్బంది ఒకవైపు శుభ్రపరుస్తూ ఉంటే ఇంకొక వైపు ప్రతిరోజు కంకర ప్రధాన రహదారిలో కుప్పలు కుప్పలుగా పడిపోయి వాహనదారులకు పాదచారులకు ఇబ్బందిగా మారుతూ ప్రతినిత్యము ఇదే తంతుగా మారింది. బుధవారం రాత్రి ఇదే తంతులో భాగంగా... గోరంట్ల పట్టణంలో చిత్రావతి నది అవతల వైపు స్టేట్ బ్యాంక్ వద్ద స్పీడ్ బ్రేకర్ వద్ద నుండి మార్కెట్ యార్డ్ వద్ద వరకు అంటే దాదాపు 300 మీటర్ల రోడ్డు మీద పొడవున కంకర అంతా పోవడంతో వాహన చోదకులకు పాదచారులకు వెళ్లాలంటే ఎక్కడ ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోతాయో అని ప్రజలు వాహనదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పాపం పంచాయతీ సిబ్బందికి తప్పని తిప్పలు అని ప్రతిరోజు చూస్తున్న ప్రజలు అనుకుంటున్నారు. కానీ సిబ్బందికి మాత్రం ఎంతో కష్టపడి సాయంత్రానికి రోడ్లపై ఉన్న కంకర తొలగిస్తే మళ్లీ ఉదయానికి కంకర ప్రత్యక్షమవుతోంది.దీంతో పంచాయతీ సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందువలన కంకర తరలిస్తున్న వాహన చోదకులను నియంత్రించే అధికారులులేరా..?ఇదిఎవరిపరిధిలోకి వస్తుంది..?అప్రజలుఅనుమానంవ్యక్తం చేస్తున్నా రు...? ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని తగు చర్యలుతీసుకోవాలనిప్రజానికంఎదురుచూ స్తోంది. ఈ విషయంపై మైనింగ్ అధికారి ఏ డి రామారావును మనం ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా.... మైనింగ్ అధికారి అందు బాటులోకిరాలేదుఈ సమస్యను తీర్చేది ఎవరు? వేచి చూడాలి ఎవరు ఎలాస్పందిస్తారో?ఈసమస్య ఎలా తీరుతుందో...? పంచాయతీ సిబ్బందికిఎన్నాళ్లో ఈసమస్య?కాలమే నిర్ణయించాలి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీఎవరైనాపట్టించు కుంటారేమో చూద్దాం...?



# ఘనంగా కొక్కంటి క్రాస్‌లో వాల్మీకి అశోక్ జన్మదిన వేడుకలు

**తనకళ్ళు,జులై 23 (మనంన్యూస్):** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్లో వాల్మీకి జిల్లా అధ్యక్షులు వాల్మీకిఅశోక్ జన్మదిన వేడుకలను ఘనంగా బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో వాల్మీకి జిల్లా నాయకులు వాల్మీకి అశోక్ జన్మదిన వేడుకలనుఒక్కంటి క్రాస్ లోని బస్టాండ్ కూడలిలో అత్యంత ఆప్తుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.అంతరంఅభిమానులు,శ్రేయో భిలాషులు తెచ్చినకేకులుకట్చేసి అశోక్ జన్మదిన వేడుకలను



ఘనంగా నిర్వహించడం జరిగింది. వాల్మీకి అశోక్ మాట్లాడుతూరాష్ట్రసుభిక్షంకోసంకూటమి ప్రభుత్వం అనేకమైనటు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తు న్నారని, వాల్మీకి బోయలను ఆదరించినటు వంటి ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని, నాకు బర్తడే కార్యక్రమానికి హాజరైనటువంటి మిత్రులకు శ్రేయోభిలాషులకు కేక ధన్య వాదాలు తెలుపుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ సోంపాల్యం నాగభూషణం, జనసేన పార్టీ మండల కన్వీనర్ కొట్టి రమణ, సుధాకర్, నరసింహులు, పీజీ మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

# గూగూడు హుండీ ఆరోపణలపై జగడం..!

### - అయితే ఆరోపణలు నిజమే.? సీసీ కెమెరా చూపాలని నిలదీత - సమావేశంలో ఈవో, కమిటీ సభ్యులు ఉలికిపాటు

**అనంతపురం క్రైమ్ జూలై 22 మనంన్యూస్ :** ప్రతి ఏటాలానే ఈ ఏటా జరిగిన గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవంలో హుండీ లెక్కింపు పై గ్రామం నుండి పుకార్లు షికార్లు చేశాయి. వాటి పై ఆర్టిఐ పత్రిక స్థానిక ప్రజల సమాచారం అనుమానాలను, అలాగే కార్యాలయ వర్గం నుండి విశ్వసనీయ సమాచారంతో ' గూగుడు హుండీ లెక్కింపు పై పుకార్లు ' అనే కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో స్థానిక గూగూడు పుణ్యక్షేత్రం ఈవో స్పందిస్తూ.. బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆ మీడియా సమావేశంలో దేవదాయ శాఖ స్థానిక ఈవో రాత్రంతా బట్టీ పట్టినట్లు గూగూడు ఉండి లెక్కింపు పై వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని తెలిపారు. కానీ అదే మీడియా సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ జరిగిన విధానాన్ని








మీడియాకు వివరిస్తూ బ్రహ్మోత్సవానికి ముందు ఒక కమిటీని ఎంపిక చేసుకొని, అణువణువు కమిటీ ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. ఇతరుణంలో మీడియా స్పందించిన మరిన్ని ప్రశ్నలకు జవాబు ఇవ్వకుండానే ఈవో మీడియాకు ఇచ్చే వివరణను సైతం కమిటీని దిశా నిర్దేశం చేశారు. ఆ క్రమంలో మీడియా సంధించే పలు ప్రశ్నలకు వివరణ ఇవ్వకుండా మీడియాను తప్పుదోవ పట్టిస్తూ రాజకీయ నేపథ్యం మాట్లాడుతూ.. బుకాయించ సాగారు. అదే మీడియా సమావేశంలో కొంతమంది గ్రామస్తులు సైతం హుండీ లెక్కింపు పై వారి అనుమానాన్ని వ్యక్తం చేస్తూ సీసీ కెమెరా వీడియోలను బహిర్గతం చేసి నిజనిర్ధారణ చేయాలని బహిరంగంగా కోరారు. అంటే గూగూడు హుండీ లెక్కింపు పై వస్తున్న ఆరోపణలు నిజమనే సంకేతాలు లేకపోలేదు. గ్రామస్తులు, పలువురు ప్రజా సంఘాలు గూగూడు ఉండే లెక్కింపు పై వస్తున్నారు ఆరోపణలను విచారణ జరిపి నిజాన్ని నిగ్గు తేల్చాలని కోరారు. మరిన్ని వివరాలతో మరొ కథనంతో పాఠకుల ముందుకు.

# దళితులపై జరుగుతున్న వరుస దాడులను ఆపండి

### తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**శెట్టూరు జులై 23 మనంన్యూస్ :** ఇటీవలే మొహారం వేడుకలలో దళితులపై వరుసగా దాడులు జరుగుతున్న రక్షణ కల్పించాల్సిన సిబ్బందిభద్రత కల్పించే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ కమిటీ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి ఉపాధ్యక్షులు బసంపల్లి మహేష్ బాబు లుతీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఈశ్వరమ్మకు బుదవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుణ్యమా అని అగ్రవర్ణ కులాల పెద్దలు రాజకీయా పదవులు అనుభవిస్తూ నేడు దళితులను అంటరానివారని వారుఆలయాల్లో ప్రవేశించరాదనే సంస్కృతినేటికి జరుగున్నదంటే ఈ సమాజం ఎటువైపు వెళ్తుందో.. రాజ్యాంగం ఎక్కడ అమలు చేస్తున్నారో అధికారులే అర్థం చేసుకోవాలని దీనినివారి విజ్ఞతకే వలేస్తామన్నారు. అయితే మండల పరిధిలోని ఖైరేవు, మాకోడికి, ఐదుకల్లు, గ్రామాల్లో దళితులపై దాడి చేసిన వారిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేక పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలా చేస్తే యస్సి,యస్టి, అట్రాసిటీచట్టంనీరుగారిపోదాఅని ఆరోపించారు..దళితులకు రక్షణ కల్పించాల్సిన అధికారులే



నిర్లక్ష్యంచేస్తేదళితులకుఎక్కడరక్షణ ఉంటుందని వారుమండిపడ్డారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించిదళితులపై జరుగుతున్న దాడులను ఆపి దళితులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాలూకా ప్రధాన కార్యదర్శి రామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ దళిత నాయకులు పాల్గొన్నారు.